

నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
4 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడు

- ఆమంచి నీ రౌడీయిజం, అరాచకాలు సాగనివ్వం
- గ్రానైట్ దందాకు అధిపతి నువ్వు కాదా...
- ప్రైవేట్ సైన్యంతో దోపిడీ చేసేది నిజం కాదా..
- బొగ్గు అమ్మిన నీ స్థాయిని మరిచిపోకు
- సత్తా ఉంటే ఏలూరిని రాజకీయంగా ఎదుర్కోవాలి
- ఓటమి భయంతోనే ఏలూరిపై అక్రమ కేసులు
- అక్రమార్కులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు
- ప్రశాంతంగా ఉన్న పర్చూరులో అలజడి
- నీ అక్రమాలు అలజడి సాగనివ్వం
- అరాచకాలకు ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదు
- విలేకరుల సమావేశంలో మార్టూరు టిడిపి నేతలు

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆమంచి కృష్ణమోహన్ నీ అరాచకాలు రౌడీయిజం ఇక సాగవని, ప్రశాంతంగా ఉన్న పర్చూరు నియోజకవర్గంలో అలజడి సృష్టించాలని చూస్తే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆది నారాయణ, మార్టూరు పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్ధన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి రజాక్, వైస్ ఎంపీపీ దాసం అశోక్, శివలు హెచ్చరించారు. శనివారం మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రానైట్ పరిశ్రమలు వైసీపీ రౌడీ మూకలతో మైనింగ్ అధికారులు దాడులు చేసి అక్రమ కేసులు నమోదు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ఏలూరిపై రాజకీయంగా గెలవలేమనే భయంతో ఆమంచి కృష్ణమోహన్ రౌడీ రాజకీయానికి తెర తీసాడని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఏలూరికి సంబంధంలేని విషయంలో కేసులు పెట్టి రాజకీయంగా ఇబ్బందులు గురిచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆమంచికి దమ్ముంటే



అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప... ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఏలూరి కష్టపడి ఉద్యోగం చేసి తన తెలివితేటలతో కంపెనీని ప్రారంభించి రైతన్నలకు సేవలు అందిస్తూ ప్రజల ఆశీస్సులతో రాజకీయాలకు వచ్చారని గుర్తు చేశారు. కానీ ఆమంచి తన స్థాయి మరిచి తాను చేసిన వ్యాపారాలను మరచి ఎమ్మెల్యే ఏలూరిపై ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బొగ్గు వ్యాపారం చేసి అక్రమాలకు పాల్పడి, జడ్పీటిసి , ఎమ్మెల్యేగా ఇప్పుడు ఇన్చార్జిగా వచ్చి ఇసుక మైనింగ్ మాఫియాకు పాల్పడుతుంది నిజం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో సహజ వనరులను కొల్లగొడుతూ అందిన కాడికి దోచుకుంటుంది నిజం కాదా అని ప్రశ్నించారు. మార్టూరులో గత 17 నెలలుగా ఒక ప్రైవేట్ సైన్యంతో గ్రానైట్ యజమానులు లారీల నుంచి అక్రమ వసూళ్లు చేస్తుంది ఎవరో ప్రజలందరికీ తెలుసునని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అన్నారు. ప్రశాంతంగా ఉన్న పర్చూరులో అలజడి సృష్టించి అశాంతి నెలకొల్పాలని చూస్తే ఊరుకోమన్నారు. దొంగ వ్యాపారులు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నువ్వు విమర్శలు చేయడం హాస్యాస్పదం అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి అంటే ప్రజలలో ఒక స్పష్టమైన నమ్మకం ఉందన్నారు. ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమం స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. దమ్ముంటే

మిగతా 3లో



## పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి

నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం

# మార్చి ఒకటి నుంచి ఇంటర్ పరీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో మార్చి 1 నుండి 20వ తేది వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుచున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టాలన్నారు. జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల్లో 44,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగుచుండగా, అందులో 21,570 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా, 23,163 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు ఉదయం 8.30 గంటలకల్లా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిటింగ్, లైటింగ్, త్రాగు నీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు

మిగతా 3లో

# త్వరలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు

- సీఎం చేతులమీదుగా పంపిణీకి యుద్ధప్రాతిపదికన చర్యలు
- భూమి సేకరించిన రైతులందరికీ నష్టపరిహారం అందించాం
- జర్నలిస్టులకు వెంగముక్కలపాలెం వద్ద ఇళ్ళ స్థలాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: హౌసింగ్ అర్బన్ లేఅవుట్ కింద ఒంగోలు నియోజకవర్గంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీకి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ తెలిపారు. ఈ దిశగా ఇప్పటికే రైతుల నుంచి మల్లేశ్వరపురం, ఎన్.అగ్రహారం, వెంగముక్కల పాలెం తదితర గ్రామాలలో భూమి సేకరించి రైతులకు నష్టపరిహారాన్ని కూడా అందజేశామన్నారు. శనివారం ఆయన అగ్రహారం, వెంగముక్కల పాలెంలో పట్టాల పంపిణీ కోసం ఈ భూములలో చేస్తున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్



అగ్రహారం, వెంగముక్కల పాలెంలో పట్టాల పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్

ఆర్.గోపాలకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ ఇళ్ల పట్టాల కోసం 520 ఎకరాలను గుర్తించామని, వీటిలో ఇప్పటికే 435 ఎకరాలకు భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఇందు కోసం భూములు ఇచ్చిన రైతుల ఖాతాలలో సుమారు 166 కోట్ల రూపాయల నష్ట పరిహారాన్ని జమ చేసినట్లు చెప్పారు. మల్లేశ్వర పురం,

మిగతా 3లో

# అక్రమ కేసులతో ఏలూరి ప్రతిష్టను దిగజార్చలేరు

- అక్రమార్కులను వదిలి ఎమ్మెల్యే ఏలూరిపై కేసులా?
- వైసీపీ నేత కనుసన్నల్లోనే అవినీతి, అక్రమాలు
- ఎమ్మెల్యే ఏలూరిపై గెలుపు అసాధ్యం
- అధికారాన్ని అడ్డం పెట్టుకొని గెలవాలని చూడడం అవివేకం
- అక్రమ కేసులు పెట్టిన వారికి భంగపాటు తప్పదు
- విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి

కారంచేడు, మేజర్‌న్యూస్: అక్రమ కేసులతో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతిష్టను తగ్గించలేరని, ఆయనపై అవినీతి ఆరోపణలు చేయడం చంద్రుడు పై ఉమ్మ వేయడమేనని సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అన్నారు. ఈ మేరకు ఆయన కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్టూరు గ్రానైట్ పరిశ్రమలలో



అధికారులతో వచ్చిన వైసీపీ రౌడీ మూకలు, అక్రమార్కులను వదిలి ఎమ్మెల్యే ఏలూరిపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. గత నాలుగున్నర ఏళ్లుగా వైసీపీ నేత కనుసన్నల్లోనే అవినీతి రాజ్యమేలుతుందన్నారు. పర్చూరు

మిగతా 3లో

# సామాజిక న్యాయాన్ని సమాధి చేసిన జగన్‌రెడ్డి: వేల్పూరి శ్రీనివాసరావు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సామాజిక న్యాయానికి సమాధి వేశారని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు విమర్శించారు.శనివారం భట్టిప్రో లులో ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఎన్నికల సమయంలో ఎంతో మంది సమర్ధత ఉన్న అధికారులు ఉన్నప్ప టికీ,కేవలం ఒక్క రెడ్డి సామాజిక వర్గాని కి చెందిన వారికి మాత్రమే కీలక పోస్టులు ఇవ్వడం, రాష్ట్రం లో ఉన్న 225 కులాలు కు చెందిన వారి పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సిగ్గుచేటని కాపు ఉద్యమ నేత వేల్పూరి,సీఎం



జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిభ, పనితీరు,నిజాయితీ, సమర్ధత, సమగ్రత వంటి అంశాలను పరిగణన లోకి తీసుకుని బదిలీలు చేయకుం డా,కేవలం కులం పేరుతో,జగన్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే కీలకమైన పోస్టులు ఇవ్వడం అంటే సామాజిక న్యాయం ను,సమాధి చేయ డమే నని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో 11 కీలక స్థానాల్లో,8 స్థానాల్లో ఒక్క రెడ్డి వర్గం ను నియామకం చేయడం దేనికి సంకే తమని ఆయన ప్రశ్నించారు. రాజ్యాం గం నకు,సామాజిక న్యాయం ఆత్మ లాం టిదని , సామాజిక న్యాయం పేరుతో జగన్ యాత్రలు చేయడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే న ని వేల్పూరి పేర్కొన్నారు.ఎన్నికల్లో అక్రమా లకు,ప్రతిపక్ష పార్టీల మీద కుట్రలు, తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేసి,అక్రమ గెలుపు కోసం వీరిని జగన్ నియమించారని శ్రీనివాసరావు విమర్శిం చారు.సిఎం గా జగన్,డీ జి పి గా రాజేంద్రనాథ్ రెడ్డి,చీఫ్ సెక్రటరి గా జవహర్ రెడ్డి లు ఒకే జిల్లా వారని,ఒకే వర్గము వారు ఉండటం అత్యంత ప్రమాదకరమైన విషయమని శ్రీనివాస రావు అన్నారు.నా బిసి,నా ఎస్ సి,నా ఎస్ టి అని 76 సంవత్సరాల నుండీ ఈ వర్గాల వారిని మోసం చేస్తున్నారని వేల్పూరి శ్రీనివాసరావు చెప్పారు.డీ ఎస్పీ పోస్టింగులలో జగన్ మహా కుట్ర చేశారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ మోసాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నార ని,తగిన సమయంలో తగిన తీర్పుని స్తారని వేల్పూరి పేర్కొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన చిరంజీవి యువత



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: మెగాస్టార్ చిరంజీవి భారత దేశ 2 వ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ వచ్చిన సంధర్భంగా చిరంజీవి యువత గుంటూరు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు విష్ణుమొలకల చంద్రమోహన్ ఆధ్వర్యం లో బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాల ప్రసూతి విభాగం లోని మహిళలకు,రోగులకు వైద్యశాల సూపరింటెండెంట్ డా కె.సిధ్ధార్ధ చేతులమీదుగా పండ్లు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ చిరంజీవి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, బాప ట్ల లో చదువుకున్న చిరంజీవి భవిష్యత్తులో భారతరత్న కూడా సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో చిరంజీవి యువత సీనియర్ అభిమానులు తిమ్మన శేషు,మాడా రామకృష్ణ, చిరంజీవుల లక్ష్మణ్, చిరంజీవుల నరసింహా, కాపు సంక్షేమసేన బాపట్ల జిల్లా అధ్యక్షులు మాడసాని బాలాజీ పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపి లోకి భారీ చేరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, ఆసోది వారి పాలెం పంచాయతీ, పోతురాజు కొత్తపాలెం నుండి 32మంది వైసిపి కార్యకర్తలు బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షులు ముక్కముల సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ గా అనిల్ కుమార్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ నందు ఎన్.ఆర్.జి.ఎస్ భట్టిపోలు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఖాళీ అయిన నేపథ్యంలో,ఈ పోస్టుకు పిల్లి.అనిల్ కుమార్ ను నియమించినట్లు శనివారం ఉత్తర్వులు అందాయి.ఏ.పీ.వో పి.శివ పార్వతి పంపిన అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఎం.పీ.పీ.దావూరి వెంకట లలిత కుమారి,జెడ్పిటిసి టి ఉదయ భాస్కరి చేతుల మీదగా పి.అనిల్ కుమార్ కు అందజేశారు.వర్క్ విషయ ంలో శ్రద్ధగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీలు డి నాగ కుమారి, కౌతరపు పద్మావ తి,గద్దె సుశీల,నన్నే పాముల చంటి,దున్నా తిరుపతి బా బు,ఎన్ సాంబమ్మ,డి.కుమారి బాబు,ఆర్ రాజేశ్వరి,వాకా వెంకట నారాయణ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం రెండో వార్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాలలో (బాలికల) 2024 -25 సంవత్స రంలో ఐదో తరగతి, ఇంటర్మీడి యట్ మొద టి సంవ త్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ.వి.ఆర్. గిరి కుమారి శనివారం తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లు, ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ 40, బైపిసి లో 40 సీట్లు ఉన్నాయన్నారు. పూర్తిగా ఇంగ్లీష్ మీడియం లోనే విద్యా బోధన ఉంటుందని ఆమె తెలిపారు. ఐదో తరగతి ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువు తున్నవారు అర్హులని ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి పదో తరగతి చదువుతున్న వారు అర్హులని తెలిపారు. బాపట్ల,



గుంటూరు,పల్నాడు జిల్లాలో ఏ ప్రాంతంలో నైనా నివసించేవారు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఏడాది ప్రవేశాలకు మార్చి 10వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుం దన్నారు ఇందుకు ఆన్లైన్లో www.apbragcet.apcfss.in అనే వెబ్ సైట్ లో ఈనెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఆన్ లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒకవేళ దరఖాస్తు చేసుకోవటా నికి అవకాశం లేకపోతే నేరుగా రేపల్లె పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికల)లో నైనా దరఖాస్తు చేసుకో వచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు పూర్తి వివరాలకు 8008033113 నెంబర్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ధ్యానంతో ఏకాగ్రత, సృజనాత్మకతతో విశ్రాంతి లభిస్తుంది



నగరం, మేజర్‌న్యూస్ : ధ్యానం అత్యు త్తమ చైతన్య స్థితిని పొందటంతో ప్రారం భించి అత్యధిక ఏకాగ్రత, సృజనా త్మకతతో విశ్రాంతి పొందటమేనని ప్రస ద్ధ మోటివేటర్ పూర్ణాత్మ శ్రీధర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ధ్యాన పరిచయ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సాధకుడు మానసిక సత్ప్రవర్తన, ప్రతీ కార, యోచన బుద్ధి నుంచి అమితమైన విశ్రాంతి పొందుతారన్నారు. ధ్యానంతో ఎన్నో లాభాలున్నాయని అన్ని మతాలు, వర్గాలవారు పురాతన కాలం నుంచి సాధన చేస్తున్నారని, విద్యార్థులు తమ మెమరీ ఎలా పెంచుకోవాలో, మంచి మార్కులు ఎలా సాధించాలో అనే విష యాలపై ఆయన అవగాహన కల్పిం చారు. అనంతరం మోటివేటర్ శ్రీధర్‌ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సత్కరిం చారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు, ప్రధానోపాధ్యా యు డు కె. బదరీనారాయణ, గ్రామ స్తులు కోటేశ్వరరావు, పూర్ణయ్య, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేని: బాపట్ల రవికుమార్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మరణానికి చేరువైన వారిని సైతం బ్రతికించగలిగే శక్తి వైద్యులకే ఉందని బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జిల్లా అధ్యక్షులు జువ్వా శివరాం ప్రసాద్ సూచనల మేరకు జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్లలో బ్యాంకు కాలనీలో ఇనజ కుమారి వైద్యశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ వైద్యుల సేవలు వెలకట్టలేనివని, మూడు దశాబ్దాల నుంచి ఎంతో మంది పేద ప్రజలకు విశేష సేవలందించిన ఇనజకుమారి ఆదర్శప్రాయం అన్నారు. డాక్టర్ ఇనజకుమారి కి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ దుశ్శాలువా కప్పి పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇనజకుమారి



మాట్లాడుతూ తన సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం తనను సన్మానించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తోటి వారికి సేవలందించడంలో నిజమైన ఆనందం ఉందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, ఎన్ఎస్పి రాజు, డాక్టర్ ఫణికుమార్, శైలజ, బుల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ కేసులుపరిష్కారమయ్యేలా చూడాలి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ ని పురస్కరించుకొని ఈ మార్చినెల 9వ తేదీన బాపట్ల జిల్లా కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. పి. బాలాజీ అన్నారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో బాపట్ల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మరియు 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. పి. బాలాజీ మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. వాణీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. పవన్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి. రుక్మిణీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డం రేణుకలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ పాల్గొన్నారు. ఈ



సమావేశం బాపట్ల సబ్ డివిజనల్ అధికారి డి.ఎస్.పి బాపట్ల పట్టణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యా రు.అదేవిధంగా ఈ మార్చి నెల 9వ తేదీన జరిగే జాతీయ లోక్అదాలత్ లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ మొత్తంలో పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు..

## ట్రైన్ కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వ్యక్తి బాపట్ల రైల్వే స్టేషన్ లో నిన్నటి నుంచి సంచరిస్తూ ఉదయం ప్రమాదా నికి గురై మరణించాడు. ఆర్ పి ఎఫ్ పోలీస్ సిబ్బంది తెలిపిన ప్రకారం యాచ కుడు అని చెప్పారు. ఉదయం దురుం టో సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ హౌరా-బెంగ ళూరు ట్రైన్ కింద పడి మరణించాడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తమై బాపట్ల ఏరియా వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు.

## నేడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం జరగనున్నట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల వెంక టేశ్వరరావు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కుటుంబ సభ్యులందరు, ఆది వారం రాత్రి గం.6 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానము ఆవరణలో గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి, ముఖ్యమైన సమావేశము జరుగ నున్నదని ఆయన తెలిపారు.ఈ సమావేశము నకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా హాజరు కావలసి నదిగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యోలీట్ బ్యూరో సభ్యు లు నక్కా ఆనందబాబు పాల్గొంటారని తెలి పారు.సభలో ఆనందబాబు భట్టిప్రోలు గ్రామ అభి వృద్ధిపై సాక్ష్యాధా రాలతో ముద్రించిన " భట్టిప్రోలు గ్రామ



అభివృద్ధి - నగ్నసత్యాల కరదీ పిక " పుస్తక మును ఆవిష్కరి స్తారని వెం కటేశ్వర రావు తెలి పారు.ఈ సమావే శానికి రాష్ట్ర పార్టీ కార్య దర్శి తూనుగుంట్ల సాయి బాబా,జిల్లా, నియోజ కవర్గ, మం డల సా యి పార్టీ పదవులలోనున్న నాయకులు పాల్గొం టారని వెం కటేశ్వ రరావు పేర్కొన్నారు.కావున భట్టిప్రో లు గ్రామంలోని తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు మరి యు జనసేన పార్టీ కుటుంబ సభ్యులు తప్పక ఈ సమా వేశము నందు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## వెంకట సుబ్బయ్యకు సిపిఎం నేతలు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఎం ఒంగోలు మాజీ నగర కమిటీ సభ్యుడు దేవరంపాటి వెంకట సుబ్బయ్య (85) శనివారం చనిపోయారు. ఆయన మృతికి సిపిఎం ఒంగోలు నగర కమిటీ సంతాపం తెలిపి, జోహార్లు అర్పిస్తుంది. ఆయన 2006 నుండి సిపిఎం నాయకులుగా 48వ డివిజన్ శాఖ కార్యదర్శిగా సేవలు అందించారు. సిపిఎం నిర్వహించిన ఇళ్ల స్థలాల పోరాటం స్థానిక సమస్యలు రేషన్ కార్డులపై పోరాటంలో పాల్గొన్నారు. 48వ డివిజన్లోని ఖాళీ స్థలాన్ని పార్కుగా చేయాలని చేసిన పోరాటంలో పాల్గొన్నారు. సిపిఎం నిర్వహించిన అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు పార్టీ అంటే ఇష్టంగా వచ్చేవాడు ఆయన సేవలను సిపిఎం నేతలు కొనియాడారు. ఆయన పార్థవదేహానికి సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసులు, ఎం. రమేష్, పార్టీ నగర కార్యదర్శి జీ. రమేష్, ఎర్ర జెండా కప్పి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, జి. శ్రీనివాసులు, పి. కల్పన పార్టీ నగర కమిటీ సభ్యులు, తంబి శ్రీనివాసులు, ఎస్డి హుస్సేన్, దామా శ్రీనివాసులు, ధారా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ సుబ్బారావు, ఏవీ పుల్లారావు, జి. నరసయ్య, బి. ముసలారెడ్డి, పార్టీ శాఖ కార్యదర్శులు జి. బాష్మాచారి, జి. ఆదిలక్ష్మి, ఏ. లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.ప్ బాబు, పాపని, సు బ్బారావు, ఎం. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టిన కట్టెల ట్రాక్టరు

### – ఇద్దరు మృతి, ఒకరికి స్వల్ప గాయాలు

### – మృతదేహాలను పరిశీల, కర్ణాటకకు చెందిన వారుగా గుర్తించిన పోలీసులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో చిలుకూరపాడు ఎస్సీ కాలనీ వద్ద కట్టెన ట్రాక్టర్ మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టి ఇద్దరు మృతి ఒకరి గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు కామేపల్లి గ్రామంలో కర్ణాటక చెందిన కొంతమంది బేకరీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పని నిమిత్తం టంగుటూరు నుంచి తిరిగి కామేపల్లికి వెళ్తుండగా మోటార్ సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు వెళ్తుండగా చిలుకూరుపాడు గ్రామం ఎస్సీ కాలనీ వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కట్టెన ట్రాక్టర్ మోటార్ సైకిల్ పై ప్రయాణం చేస్తున్న ముగ్గురిని ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ ప్రయాణం చేస్తున్న ఎన్.మంజప్పా 30, కెవై విజేత 28లకు బలమైన గాయాలు కావడంతో వీరిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మోటార్ సైకిల్ మద్ధి భాగంలో కూర్చున్న వ్యక్తి టీ.రఘువీర తలకు గాయాలు కావడంతో ఒంగోలు నుంచి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జరుగుమల్లి ఎస్ఐ శనివారం ఉదయం మృతదేహాలను పరిశీలించారు మృతి చెందిన ఇద్దరు కర్ణాటక చెందిన వ్యక్తులని గుర్తించారు. ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని వారి బంధువులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించినట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు.

## చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

కొమరోలు, మేజర్‌న్యూస్: చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండడం ఎంతో ఉపయోగకరమని అది ప్రతి ఒక్కరికి అవసరమని దానివల్ల వారికి సమస్యలు ఎదురైనప్పుడు అవి పరిష్కరించుకునే దానికి అవకాశం ఉంటుందని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం నాడు ఉలవపాడు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నటరాజ్ కుమార్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాశాల అధ్యాపకుడు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సుంకర సాయి బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ తాసిల్దార్ వీరయ్య ఎంఈఓలు రమణయ్య ,ప్రసాద్ రావు మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని, న్యాయదేవత మా ప్రాంతానికి వచ్చినట్లు ఉందని వారు అన్నారు. అనంతరం న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె నటరాజ్ కుమార్‌లు మాట్లాడుతూ నేటి సమాజంలో మనుగడ సాగించాలంటే ప్రజలకు తప్పక చట్టాలపై అవగాహన కలిగి అవసరమైనవి తెలియజేశారు. అనంతరం ఫైనలియర్ విద్యార్థులు లోక్ అదాలత్, రైట్ టు ఎడ్యుకేషన్, ఫోక్సో యాక్ట్, యం వి యాక్ట్ మెయింటినెన్స్ యాక్ట్, ఆర్టిఐ యాక్ట్, రైట్స్ ఆఫ్ అరెస్ట్, ప్రోహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజెస్, సరోగసి, ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్, తదితర అంశాలపై గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం అతిథులకు, న్యాయవిద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమెంటోలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శ్రీనివాస్, గ్రామ ప్రజలు, న్యాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు



**మొదటి పేజీ తరువాయి** ఎన్.అగ్రహారం, వెంగముక్కల పాలెం గ్రామాలలోని ఈ భూములలో జంగిల్ క్లియరెన్స్, సర్వే పనులను చేపట్టామని చెప్పారు. ఈ లేఅవుట్లకు అప్రోచ్ రోడ్డు, డ్రైనేజీ సదుపాయలను ఏ విధంగా కల్పించాలనే విషయంపై ఓ.యు.డి.ఏ, అర్బన్ ఇంజినీర్లతో ప్రణాళిక రూపొందించామన్నారు. పంపిణీ కోసం ఇళ్ల పట్టాల ప్రింటింగ్ ఇప్పటికే పూర్తయిందని, రెండు మూడు రోజులలోనే వీరికి లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు చేస్తామని చెప్పారు. అనంతరం వీరికి ప్లాట్ మ్యాపింగ్ చేసి ఆ వివరాలతో పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. వచ్చే రెండు వారాల పాటు రెవెన్యూ, ఓ.యు.డి.ఏ., మున్సిపల్ అధికార యంత్రాంగంతో యుద్ధ ప్రాతిపదికన రాత్రింబవళ్లు ఈ స్థలాలలో జంగిల్ క్లియరెన్స్, స్టోన్ ప్లాంటేషన్, అంతర్గత రోడ్లు, ఇతర అవసరమైన పనులను కొనసాగిస్తామన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**వెంగముక్కలపాలెంలోనే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు**

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున వెంగముక్కల పాలెంలోని లేఅవుట్ పక్కనే వీరికి కూడా స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం అవసరమైన 7-8 ఎకరాల భూమిని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు ఉన్నారు.

## దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడు

**మొదటి పేజీ తరువాయి** ఆయనతో అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప ఆయనకు అవినీతి మరకలు అంటించాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేటు సైన్యంతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కోట్లు గడిస్తుంది నువ్వు కాదా అని ప్రశ్నించారు. అధికారం అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఫ్యాక్టరీలపై దాడులు చేయిస్తుంది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల రాజకీయం పేరుతో కులాల మధ్య కుంపటి రాజేస్తుంది ఎవరని ప్రశ్నించారు. ప్రజల్లో ఏలూరికి ఉన్న ప్రజాదరణను ఓర్వలేక అన్యాయంగా కేసులు పెట్టారని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఆమంచికి పర్చూరులో రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారం యంత్రాంగం రాజకీయ నేతల ప్రోత్బలంతో దాడులు చేయకుండా పారదర్శకంగా తనిఖీలు చేయాలన్నారు. కర్రలు కారంతో వచ్చిన వారిని వదిలి మాపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. మార్టూరు గ్రానైట్ ఫ్యాక్టరీలలో అధికారులు తనిఖీలకు వచ్చారా దాడులకు వచ్చారా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరి ప్రోద్బలంతో దాడులు చేశారో... అధికారులతో వచ్చిన వైసిపి గుండాలకు సంబంధం ఏంటో చెప్పాలన్నారు. కర్రలు కారంతో వచ్చిన వారిని వదిలి మాపై కేసులు పెట్టడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం కాద అని ప్రశ్నించారు. అధికారులంతా ఈ విషయంలో మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలన్నారు. ఇలాంటి విచారణ లేకుండా పోలీసులు కేసు నమోదు చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులు అని అన్నారు. అల్లర్లు గొడవలతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రౌడీ మూకలను ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరిని అరెస్టు చేయాలని వైసిపి నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ అధికారులతో వైసిపి రౌడీలు దాడులకు రావడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. గుండాలను వదిలి ఫ్యాక్టరీ యజమానులను అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనం అన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్న కంటి రవి,అడుసుమల్లి శ్రీనివాసరావు, మక్కెన శేఖర్ బాబు, మస్తాన్వలి, మార్టూరు మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి పాల్గొన్నారు.

## యువత జీవితాలతో వైసీపీ ఆటలు- వేగేశన




బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని యువత జీవితాలతో వైసీపీ ప్రభుత్వం ఆటలాడుతోందని బాపట్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్వహి ంచిన పత్రికా సమావేశం మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాష్ట్రంలోని యువతపై జగన్ రెడ్డికి కపట ప్రేమ పుట్టుకొచ్చిందని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు.మెగా డీఎస్సీ పేరుతో బూటకపు నోటిఫికేషన్లు వదిలారని ప్రశ్నించారు.

## మార్చి ఒకటి నుంచి ఇంటర్ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి** ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం 8.30 గంటల కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విదంగా ఆర్.టి.సి బుస్సు లను నడపాలని జిల్లా కలెక్టర్, ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబందిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు అవసరమైన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు పూర్తి అయిన తరువాత సమాధాన పత్రాలను సీల్డ్ కవర్లో పోస్టల్ శాఖకు అందజేసిన వెంటనే పోస్టల్ శాఖ పంపించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల నందు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్, ఏ.ఎన్.ఎంలను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగు రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు సమీపంలో వున్న జిరాక్స్ షాప్ లను మూసివేసేలా చర్యలు తీసుకోవటంతో పాటు పరీక్ష కేంద్రాల నందు అవసరమైన పోలీసు బందోబస్తును, పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. పరీక్షలు జరుగు రోజున ఫ్లైయింగ్ స్క్వాడ్ చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కేమరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షలు జరుగు సమయంలో మాల్ ప్రాక్టీస్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఆర్ఐఓ సైమన్ విక్టర్, డిఎస్పి నారాయణ స్వామి రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం బి. సుధాకర్, వైద్య ఆరోగ్య, విద్యుత్, తపాలా, ఖజానా శాఖాధికారులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో ఏలూరి ప్రతిష్టను దిగజార్చలేరు

**మొదటి పేజీ తరువాయి** నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ వచ్చిన తర్వాత అక్రమాలు అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.మార్టూరు గ్రానైట్ పరిశ్రమల యజమానులపై తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల మీద అక్రమ కేసులు బనయించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎప్పటికైనా గెలిచేది న్యాయమే గెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని ప్రజా క్షేత్రంలో ఎదుర్కోలేకే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం న్యాయాన్నిదే అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. ఏలూరి ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఏలూరి పై అక్రమ కేసులు బనాయించిన వారికి బంగపాటు తప్పదు అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి విజయాన్ని ఎవరు ఆపలేరని, అధికార దుర్వినియోగంతో అడ్డుకట్ట వేయాలని చూడడం సరికాదన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, ఏడో వార్డు మెంబర్ పాతూరి ఆదిలక్ష్మి, పాతూరి శివరాం, బోయిన శీను, విలేకరి శీను, ఆంజనేయులు, సుబ్బయ్య, కొల్లా భాస్కరరావు పెద్ద ఎత్తున టిడిపి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ

మార్కాపురం, మేజర్‌ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఈ నెల 6వ తేదీన దివ్యాంగులు, వయో వృద్ధులుకు అలింకొ సంస్థ హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ మరియు సహాయ సంచాలకులు జి.అర్చన తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో మార్కాపురం మార్కెట్ యార్డు అవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఎల్‌యంసిఓ సారథ్యంలో 2020 జనవరిలో మార్కాపురం, యర్రగొండపాలెంలలో ఉపకరణముల మంజూరుకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలలో అర్హులను ఎంపిక చేసియున్నారు. వీరందరికీ అప్పటిలో నమోదు చేసిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిల్స్, సంక కర్రలు, అందుల చేతి కర్రలు, శ్రవణ యంత్రములు తదితర ఉపకరణముల ఉచితంగా అండచేయనున్నట్లు ఆమె చెప్పారు.అప్పటిలో ఈ శిబిరమునకు హజరై రశీదు పొందిన దివ్యాంగులు, వయో వృద్ధులు అందరూ సదరు రశీదుతో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు,ఆదాయసర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డు కార్యా లయమునకు హాజరు కావలసిందిగా జి.అర్చన కోరారు.

## అనుమాన స్థితిలో న్యాయవాది మృతి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల రామాపురం బీచ్‌లో మృతదేశం శనివారం లభ్యమైంది. వివరాల్లోకి వెళ్లగా చీరాలకు చెందిన చెన్నూపాటి నాగేశ్వరావు (న్యాయ వాది)గా ఘటనా స్థలానికి వెళ్లిన వేటపాలెం పోలీస్ వారు గుర్తించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

**ప్రకటన**

నాపేరు బూదాటి మల్లికాంబ భర్త(లేటు) కోటేశ్వరరావు. మా స్వగ్రామం ఈత ముక్కల గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశంజిల్లా. 04.01.2024వ తేదీన మా స్వగ్రామం నుండి కొత్తపట్నం ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో బండిలో ఉన్న దస్తావేజు నం. 5389/1987 గల ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ కవర్ మార్గమధ్యలో జారి పడిపోయినవి. ఎవ్వరికైన దొరికిన ఎడల సెల్:8309216165 నంబర్‌కు తెలియ జేయవల్సిందిగా ప్రార్థన.

## బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత నిచ్చిన బడ్జెట్



నగరం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం 6వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి, మహిళలు, గిరిజనులకు, వేతన జీవులకు మేలు చేకూర్చేలా వుందని భారతీయ జనతా పార్టీ రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు అన్నారు. శనివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్ ఓట్ ఆన్ అకౌంట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సాహాలు కల్పించారని ఆయన కొనియాడారు.

## విశ్వహిందూ పరిషత్ ముందస్తు కార్యనిర్వహణ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వ హిందూ పరిషత్ కమిటీ సభ్యుల సమావేశం బాపట్ల పెద్ద శివాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫిబ్రవరి నెలలో జరుగవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు,మద్దుల వెంకటేశ్వర్లు, భైరాపట్నం సింగారావు,విచారపు మునేశ్వ రరావు ,సాయిన కొండలు,బండ్రెడ్డి రజని,గృహలక్ష్మి,లక్ష్మీ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పని చేయాలి

**- ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**



దర్శి, మేజర్‌న్యూస్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు కోరారు. యంపిడిఓ కార్యాలయంలో శనివారం నియోజకవర్గం స్థాయి అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొని సమస్యలను తెలిపారు. దీనికి సంబంధించి వారం లోపు చర్యలు తోసుకోవాలని శివ ప్రసాద్ రెడ్డి కోరారు. పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్, హౌసింగ్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

## 35వ రోడ్డు రహదారుల భద్రత మహోత్సవాలు



మార్టూరు, మేజర్‌న్యూస్: చిలకలూరిపేటలో రోడ్డు రహదారుల 35 వ భద్రత మహోత్సవాలు చిలకలూరిపేట ఆర్టీవో టీవీఎన్ నాగలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బాపట్ల జిల్లా వక్స్ బోర్డు సెక్రటరీ గడ్డం మస్తాన్ వలి రహదారుల భద్రతలో ఆటో అసోసియేషన్ సభ్యులకు భద్రత ప్రమాణాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ నాగలక్ష్మి గడ్డం మస్తాన్ వలి డాక్టర్స్ లక్ష్మీనారాయణ, మార్టూరు గవర్నమెంట్ సుబ్రహ్మణ్యం, మదర్ థెరీసా ఆటో అసోసియేషన్స్ ఆటో డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పూర్తయ్యే వరకు అనుమతి లేనిదే ఎర్న్ లీవ్స్ వాడద్దు: కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులు అధికారులు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో శనివారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఎన్నికల విధి నిర్వహణలో అధికారులకు నిర్లిప్తత ఉండరాదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉందని స్పష్టం చేశారు. సొంత నిర్ణయాలు ఏమాత్రం ఉండరాదన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి ఉద్యోగులను ఆయా ప్రాంతాలలో నియమించాల్సి ఉందన్నారు. జిల్లా అధికారుల అనుమతి లేకుండా ఏ హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈఎల్స్ ఇవ్వరాదన్నారు. ముఖ్యంగా సచివాలయాల సిబ్బందికి మూడు నెలల పాటు ఈయల్స్ తాత్కాలికంగా నిలుపుదల చేయాలన్నారు. ప్రభుత్వ గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఆఫీస్ సబార్డినేటర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు వేరువేరుగా ప్రతి శాఖ జిల్లా అధికారులు స్పష్టంగా నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుంటాం



మార్టూరు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ స్థానం, జిల్లాలోనే అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు నవతరం పార్టీ కైవసం చేసుకుంటుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ మేరకు బాపట్ల జిల్లా నవతరం పార్టీ అధ్యక్షులు నలమాల తిరుపతిరావు నేతృత్వంలో శనివారం మార్టూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా కోటపై నవతరం పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. దీంతోపాటు జిల్లాలోనే అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు పర్చూరు, అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె, వేమూరు, సంతనూతలపాడు నియోజకవర్గాలు నవతరం పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కవిత, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెల్లల సాయి, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యామ్ బాబు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్ నందు ఉన్న ఖైదీలలో 18 నుండి 22 సంవత్సరాల లోపు యువతి, యువకులను గుర్తించడం కోసం జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు కె.శ్యామ్ బాబు పర్యవేక్షించారు. ఖైదీల కేసుల వివరాలు, ఆరోగ్య, కుటుంబ వివరములు తెలుసుకున్నారు. 10 మంది మగ ఖైదీలు 1 ఆడ ఖైదీ ఉన్నారు. న్యాయవాధిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు మండల న్యాయ సేవాదికార సంస్థ తరుపున ఉచితంగా న్యాయ వ్యాధిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సబ్ జైల్‌లోని స్టోర్ రూమ్, భోజనశాల, విశ్రాంతి గదులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, జైల్ అధికారులకు కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఖైదీల పట్ల అంకిత భావంతో ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా మార్కాపురం, దర్శి జైల్‌ను సందర్శించనన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరెండెంట్ యూ.లింగా రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## చుండూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం చుండూరు మండలం బోస్ రోడ్డులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అక్కడకు చేరుకుని తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జవాబుదారీతనంతో అధికారులు పనిచేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవిన్యూశాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు. జెకెసి పోర్టల్ లో ఇప్పటివరకు 294 అర్జీలు నమోదు కాగా, అందులో 275 అర్జీలను పరిష్కరించామన్నారు. మిగిలినవి త్వరగా పరిష్కరించాలన్నారు. ఒక అర్జీ గడువు తీరునప్పటికీ ఎందుకు పరిష్కరించలేదని అధికారులను నిలదీశారు. మరో 24 అర్జీలు పునరావృతం కావడంపై ఆరా తీశారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలని అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్, ఎంపీపీ జె.రూబేను, మండల ప్రత్యేక అధికారి జెన్నమ్మ, తహసిల్దార్ దుర్గ, సర్పంచ్ సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## పాడి రైతులు అధిక పాల ఉత్పత్తికి మెళకువలు పాటించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: అధిక పాల ఉత్పత్తికి పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ద్వారా పశువుల శరీర పోషణ,ఉత్పత్తి సామర్థ్యానికి మేపు తోనే అధిక పాల దిగుబడి సాధ్యమవుతుంది. పశువులలో ఖనిజ లవణ లోపాల వలన వచ్చే సమస్యలను అధిగమించడానికి ప్రతి పశువును రోజుకు 50-80 గ్రాముల చొప్పున ఖనిజ లవణ మిశ్రమాన్ని దానా తో గేదెలకు అందివ్వాలని తద్వారా పాల ల్లో అధిక దిగుబడి తెచ్చుకోవచ్చుని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం పశు విభాగ శాస్త్ర వేత్త డాక్టర్ లీలా కృష్ణ తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్- కృషి విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో తాళ్లూరు మండలం దారం వారిపాలెం గ్రామంలో రైతు భరో సా కేంద్రం నందు పశుపోషణ, పశుగ్రాస పెంపకంపై రైతులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నందు ఆమె మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ బి.వి.రామిరెడ్డి మాట్లాడుతూ మంచి పశుగ్రాసాల ద్వారా అధిక పాల ఉత్పత్తి పెం చుఓకోవాలి అని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లా డుతూ పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వ పశుసంవ ర్ధక శాఖ ద్వారా ప్రవేశపెట్టిన పశు ఆ రోగ్య సంరక్షణ కార్డులను తప్పని సరిగా పాడి రైతులం దరూ ఉపయోగిం చుకొని క్రమం తప్పక వ్యాక్సిన్ వేయిం చాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఏరియా కో-ఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు, గ్రామం లోని పశు పెంపక రైతులు పాల్గొన్నారు.

## బాపట్ల క్రిస్టియన్ గ్రౌండ్ లో జరుగు మాలల ధూమ్ ధామ్ సభ తరలిరండి: మల్లెల వెంకట్రావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మాల మహాసభ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకటరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బాపట్ల పార్లమెంటు సీటు అన్ని రాజకీయ పార్టీలు మాల అభ్యర్థులకే కేటాయించాలని మల్లెల వెంకట్రావు డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో మాదిగ అభివృద్ధిని ఎంపీగా గెలిపించిన ఏనాడు ఎస్సీల సమస్యలపై ఆయన మాట్లాడింది లేదని అన్నారు. బాపట్ల జిల్లాలో 10 లక్షల మంది మాలలు ఉంటే ఎంపీ సీటు లక్ష జనాభా కూడా లేని మాదిగలకు రాజకీయ పార్టీలు సీటు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బాపట్ల ఎంపీ సీటు మాదిగల ఇస్తే ఆ రాజకీయ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా ఓడించి, మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఎంతో అభిమానంతో జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే అన్నం పెట్టిన చేతికి సున్నం పూసినట్లు జగన్మోహన్ రెడ్డి విధానాలు ఉన్నాయని, జగన్ నవరత్నాలు ఎస్సీ, ఎస్టీలకు సమాధి రాళ్లు అయ్యాయని ఎద్దవా చేశారు. 4900 కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులను కమ్మ,కాపు, రెడ్డి, బ్రాహ్మణ,వైశ్య కార్పొరేషన్లకు ఖర్చుపెట్టి ఎస్సీల నోట్లో మట్టి కొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాలు వెంటనే ప్రారంభించాలని, బాపట్ల ఎంపీ సీటును అన్ని రాజకీయ పార్టీలు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 25న బాపట్ల క్రిస్టియన్ గ్రౌండ్స్ లో జరుగు మాలల ధూమ్ - ధామ్ సభకు పెద్ద ఎత్తున మాలలు తరలి రావలసిందిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మాల నాయకులు చల్లాపల్లి కోటేశ్వరరావు, గొర్రె ముచ్చు వందనం తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్య పరిష్కరిస్తా - చైర్మన్ పిచ్చయ్య



దర్శి మేజర్‌న్యూస్. దర్శి నగర పంచాయతీలోని అన్ని వార్డులలో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తానని, రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టినట్లు చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. నగర పంచాయతీలోని 12వ వార్డులో చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యశనివారం పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంచినీటి సమస్యపై ఇప్పటికే అధికారులతో చర్చించడం జరిగింది అన్నారు. వార్డులో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా వాటర్ పైప్ లైన్ ఏర్పాటు కొరకు ఎన్.ఎ.పి సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నక్కా రంగా, దిన కర్, నాయకులు సైదారావు, మీరావలి, అంజి పాల్గొన్నారు.

## కావ్య స్కూల్లో అలరించిన ఫ్యాషన్ షో



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని కావ్య స్కూల్లో (ఆల్ఫా)శనివారం విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాషన్ షో కార్యక్రమం చిన్నారులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు వైవిధ్యమైన వేషధారణలు విద్యార్థినిలు పలు రకాల సాంప్రదాయ దుస్తులతో అలరించారు. విద్యార్థులు పంచ కట్టు రైతు వేసాధరణలలో విద్యార్థినీ విద్యార్థులు అలరించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సాంప్రదాయాలు భావితరాలకు గుర్తు చేసుకున్నట్లు ఉంటుందని పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రితీష్, నాయర్ ఇంఛార్జి నాగరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓ పి ఎస్ అమలు హామీ ఇచ్చే రాజకీయ పార్టీకే మా మద్దతు

**- యుపిఎఫ్ జడ వినయ్ కుమార్**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్వయంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన సిపియస్ రద్దు హామీ అమలు పరచడంలో విఫలమయ్యారని సిపియస్ స్థానంలో జిపియస్ ను తీసుకొచ్చి ఉద్యోగులకు అన్యాయం చేశారని యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావులు ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచేవరకు యుటియఫ్ పోరాటం చేస్తుందని కలిసొచ్చే సంఘాలను కలుపుకొని పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలియజేశారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం పాత పెన్షన్ అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఓపియస్ అమలుపై మొదటి సంతకం చేస్తామనే రాజకీయ పార్టీలకు మా ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని తెలియజేశారు. దీనిలో భాగంగా ఓట్ ఫర్ ఓపియస్ పోస్టర్ ఆవిష్కరిస్తున్నామని తెలియజేశారు.

# సీఎం జగనన్న మహిళా పక్షపాతి: మంత్రి సురేష్

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న మహిళా పక్షపాతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. టంగుటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శనివారం డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డ్వాక్రా మహిళలకు 1426 గ్రూపుల లోని 13741 మంది సభ్యులకు నాలుగో విడత ఆసరా పథకం కింద 11,51,93000 కోట్ల రూపాయల చెక్కులను గ్రూపు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న మహిళల పక్షపాతిని మరోసారి రుజువు చేశారని తెలిపారు. నాలుగో విడతలో పూర్తిగా రుణమాఫీ చేస్తాన ని చెప్పిన జగనన్న ఇచ్చిన హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ అన్నకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రములో ఆర్థిక సమస్యలు ఉన్న ఒక విస్వ త నీయతుకు, ఒక నిబద్ధతకు నిదర్శనం జగనన్న అని తెలిపారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాలని నాలుగున్నర సంవత్సరముల నుండి మహిళలకు పెద్దపీట వేశారని తెలిపారు. మహిళలు అన్ని



రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు అమ్మ ఒడి, జగనన్న చేయూత, వైయస్సార్ ఆసరా, అమ్మ దీవెన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల అకౌంట్లోనే నేరుగా నగదువేసి వారు సంతోషంగా ఉండాలన్నదే జగనన్న ఆశయం అని తెలిపారు. జీరో వడ్డీ, శ్రీనిధి పథకాలు ద్వారా మహిళలకు ఆర్థికంగా ఎదుగుటకు తోడ్పడుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందజేసి పిల్లల, బాలింతల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు కలిగేలా తమ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుపరిచావని, ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ ఆలోచించుకొని మంచి నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలిపారు. రానున్న ఎన్నికలలో మల్ల తిరిగి వైకాపా ప్రభుత్వం ఏర్పడి జగనన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు, ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి వాటిని అమలు చేసి తీరుతామని తెలిపారు. ప్రజలందరూ వైకాపాకు ఓటు వేసి జగనన్నని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మంత్రి సురేష్ డ్వాక్రా మహిళలకు పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వసుంధర, ఎంపీపీ కోటేశ్వరమ్మ, జడ్పిటిసి అరుణ, ఎంపీడీవో నారాయణ రావు, మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి. ఏపిఎం హనుమంతరావు, ఆలకూరపాడు సర్పంచ్ బిల్లా ఝాన్సీ రాణి, అనంతవరం సర్పంచ్ శ్రీనివాసరాజు, వైకాపా నాయకులు చింతపల్లి హరిబాబు, పలువురు ఎంపీటీసీలు, నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# కంభం చెరువును కాపాడాలని వినతి

కంభం, మేజర్‌న్యూస్: ఆసియాలోనే అతి పెద్దదిగా పేరుంది. మానవ నిర్మితమైన కంభం చెరువు అతి పెద్దదిగా పేరు ఉంది శ్రీకృష్ణదేవరాయల హయాములో నిర్మితమై. శతాబ్దాలుగా వేల ఎకరాల పంటలు లక్షల మంది నీటి అవసరాలను తీరుస్తుంది. ఈ మానవ నిర్మితానికి చెందిన రేఖ చిత్రపటాలు ఇప్పటికీ లండన్ మ్యూజియంలో పదిలంగా ఉన్నాయి ఇంతటి ప్రసిద్ధి చెందిన చెరువు ఇప్పుడు చిక్కుల్లో పడుతుంది. ఇక్కడ లభించే నాణ్యమైన గ్రావెల్, దగ్గర ఉన్న కొండలను యంత్రాలతో ఎవరి ఇష్టం వచ్చినట్టు ఇస్తారాజ్యంగా తువ్వేస్తున్నారు అయినా అడ్డుకట్ట ఏ చెందుకు అధికారులు ఎవ్వరు ముందుకు రావడం లేదు. నాగులవరము కొండ దగ్గర నాణ్యమైన గ్రావెల్ కూడా అక్రమార్కులు జెసిబిలు ఏర్పాటు చేసి తవ్వకాలు చేపడుతున్నారు వాస్తవానికి అక్కడ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు. అలాగే అర్ధవీడు మండలంలో కూడా సర్వేనెంబర్.602 పరిధిలోని చెరువు తోటిలో భాగమైన కొండ ప్రాంతంలో కూడా తవ్వకాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే తవ్వుకుంటూ పోతే కొండ కావడం వలన భవిష్యత్తులో చారిత్రక చెరువుకు ముప్పు తప్పదని



పలువురు ఆందోళన చేస్తున్నారు రెవిన్యూ మైనింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ కాంట్రాక్టులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకునేలా అధికారులను ఆదేశించగలరని చెరువు రక్షణ, పర్యావరణ పరిరక్షణకు, చర్యలు చేపట్టాలని ప్రజలు పట్టణవాసులు కోరుకుం టున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి విడుదల రమేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ, మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పివి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఒత్తిళ్లే.. ఆత్మహత్యలకు కారణం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అధికారులు ఒత్తిళ్ల వల్లే వ్యవసాయ సిబ్బంది ఆత్మహత్యలకు పాలు పడుతున్నారని ప్రకాశం జిల్లా వ్యవసాయ సహాయకుల సంగం సంయుక్త కార్యదర్శి టీ.వి.వెంకటనారాయణ అన్నారు. శనివారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఈ నెల 1వ తేది బాపట్ల జిల్లా వేముల మండలం చావలి రైతు భరోసా కేంద్రంలో విఎఎగా పని చేస్తున్న పూజిత అధికారుల ఒత్తిళ్ల కారణంగా ఆత్మ హత్య చేసుకుందాన్నారు. ఆమె మరణానికి శాంతి కలగాలని కొండపి విఓఎలు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇలా ఒత్తిళ్ల కారణంగా కొందరు ఆత్మహత్య లు చేసుకున్న విషయాన్ని గుర్తు చేసారు. దీనిపై ప్రభుత్వం అలోచించి సిబ్బందికి, న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల అధ్యక్షులు కొండలరావు ఉపాధ్యక్షులు కె.శ్రీకాంత్, కోశాధికారి డి.శ్రీనివాసరావు, అన్నీ ఆర్‌బికెల ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించిన బికే పాడు గ్రామ చిన్నారులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి మయూరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన చిన్నారులు గంగవరపు విజయలక్ష్మి, దుగ్గెంపూడి చైతన్య రెడ్డి, గాయత్రి, తన్మయిశ్రీ, గురువు శివశంకర్ మాస్టారుకు సర్టిఫికెట్స్, షీల్డు అందజేసి శాలువా పూలమాలలతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ పురాతన కళలైన కూచిపూడి, భరతనాట్యం వంటి కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆ కళలు మన సంస్కృతిలో భాగమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, శివతాండవం నృత్య రూపకాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. మయూరి డాన్స్ స్కూల్ అభివృద్ధికి శివ శంకర్ మాస్టారుకు అమెరికన్ పబ్లిక్ స్కూల్



అధినేత పులి శిరీష పది వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో అమెరికన్ పబ్లిక్ స్కూల్ అధినేత పులి శిరీష, ప్రిన్సిపాల్ రవికుమార్, గ్రామ ఉపసర్పంచి పులి ప్రసాద్ రెడ్డి, పిరమిడ్ యోగా గురువు విజయలక్ష్మి, ఉపాధ్యాయుల పోలంరెడ్డి సుబ్బారెడ్డి, సంతోషి మెడికల్ షాప్ పోలం రెడ్డి రామచంద్రారెడ్డి, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటాం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆరే.రమణయ్య తెలిపారు. శనివారం స్థానిక శివసదన్ లో బిజెపి రాష్ట్ర నాయకులు రమణయ్య జండా ఊపి భారతీయ జనతా పార్టీ విజయసం కల్ప యాత్రను ప్రారంభించారు, శివసదనం నుండి బిజెపి కార్యకర్తలు భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ పై నట సెంటర్ నుండి యర్రగొండపాలెం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆరే. రమణయ్య మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఇండ్లు కట్టించాలా అనే సంకల్పంతో



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలో పేదలకు రెండు లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసి అదేవిధంగా పట్టణ ప్రాంత పేదలకు గృహ నిర్మాణాల కోసం సుమారు 18645 కోట్ల రూపా యల వ్యయం చేసి ఇండ్లను నిర్మించడం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సంకల్పంతో 6830 గ్రామాలలో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మార్చే విధంగా 7 489 గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వ హణ ప్రత్యేక కాంప్లెక్స్ లను ఏర్పాటు చేయడం జరిగి ందని ఆయన తెలిపారు. అనంతరం మోటార్ బైకుల ద్వారా ర్యాలీగా బయలుదేరి నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్ర మంలో యువమోర్చా నాయకులు తంగిరాల అశోక్ రెడ్డి, యువ మోర్చా నాయకులు, జోనల్ ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి, మాజీ బాపట్ల పార్లమె ంటు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సూరవరం వీర రాఘవరెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కార్యకర్తలు యువత భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

# మెగా డీఎస్సీ కాదు..
# దగా డీఎస్సీ మాత్రమే

## ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: నిరుద్యోగుల్ని మోసం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చింది మెగా డీఎస్సీ కాదని దగా డిఎస్సీ మాత్రమేనని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. డీఎస్సీ పేరుతో వైసిపి ప్రభుత్వం నిరుద్యోగుల్ని దగా చేస్తుందని ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇన్నాళ్లు కాలయాపన చేసి తీరా మరలా ఎన్నికల సమయం వచ్చేసరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నిరుద్యోగులు గుర్తొచ్చారా అని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు 6,100 పోస్టులకు అనుమతి ఇవ్వటం రాజకీయ లబ్ధికాక మరేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50వేల ఉపాధ్యాయ పోస్టులతో వెంటనే భర్తీ చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం లో రెండుసార్లు డిఎస్సి నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగుల పట్ల జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఎన్నికలకు నెల రోజుల ముందు అరకొరగా డీఎస్సీ ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. వైసిపి పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనమైందని సీఎం సభ కోసం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పరీక్షను రాష్ట్రవ్యాప్తంగా వాయిదా వేయించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ రెడ్డి సభ కారణంగా దాదాపు పది లక్షల మంది విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను చీకటిమయం చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓటమి నిరుద్యోగుల లక్ష్యం కావాలని, నమ్మించి మోసం చేసిన జగన్ ను ఇంటికి పంపించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చారన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. అధికార వైకాపా నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని, గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే, నేడు వైసిపి పాలన గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు తిరిగి పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం జనసేన ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.



## 'బూచేపల్లి' ని కలిసిన చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డిని చీమకుర్తి నూతన సి.ఐ., ఓ.దుర్గాప్రసాదు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన కరేడు గ్రామం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో నెల్లూరు జిల్లా స్థాయిలో మహిళ కబడ్డీ పోటీల్లో ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన మహిళలు ప్రథమ స్థానం, పురుషుల



విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎన్.విజయమ్మ శనివారం తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మహిళలకు 60 వేల నగదును, అలాగే ద్వితీయ బహుమతి సాధించిన పురుషులకు 30 వేల నగదును అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న క్రీడాకారులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.





## ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో 2 వ బ్యాచ్ శిక్షణ పూర్తిచేసుకున్న 60 మంది మహిళకు ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లు అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు హాజరై కుట్టుమిషన్లను అందజేశారు. వారు మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన ఇంటూరి నాగేశ్వరరావును అభినందించారు. మంగళగిరిలో నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం స్ఫూర్తితో కందుకూరులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని పేద మధ్యతరగతి కుటుంబాలలోని మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ఉచితంగా మిషన్లు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమకుమారి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండను దర్శించుకున్న 'ఉగ్ర 'దంపతులు

### - దేవస్థానంలో బొల్లా నరసింహారావు ప్రత్యేక పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: మాలకొండ పుణ్యక్షేత్రంలో కొలువు తీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామిని కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం



పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సతీమణి డాక్టర్ కవిత దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.మాలకొండలో వెలిసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహా స్వామిని ఉగ్ర దంపతులతో కలిసి లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మాజీ ఎంపిటిసి సభ్యులు యిర్రికోటిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, పోక వినోద్, గోళ్ళ వీరబాబు పాల్గొని దేవస్థానంలో పూజలు నిర్వహించారు.

## టిడిపి కార్యాలయంలో క్లష్టర్, యూనిట్ ఇన్‌చార్జుల సమీక్ష

కందుకూరు, మేజర్‌న్యూస్: టిడిపి కార్యాలయంలో జరిగిన నాయకులు,కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ అశోక్‌బాబుపాల్గొన్నారు. త్వరలోజరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా మండలంలోని క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జి,బూత్



ఇంచార్జి లకు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, కందుకూరు నియోజకవర్గం ఇంచార్జి ఇంటూరి నాగేశ్వర రావు దిశ నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం,నియోజవకర్గం పరిశీలకురాలు కుసుమకుమారి, కందుకూరు నియోజకవర్గం నాయకులు, మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు,క్లస్టర్ యూనిట్,బూత్ ఇంచార్జులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా శివ బాధ్యతలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండల ఎస్సైగా ఎం.శివ శుక్రవారం సాయంత్రం పదవి బాధ్యతలు స్వీకరించారు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బదిలీలో భాగంగా వెలిగండ్లలో పనిచేస్తున్న ఎస్ఐ మహేష్ కుమార్‌ను గుంటూరు జిల్లా బదిలీ చేయగా ఒంగోలు విఆర్‌లో ఉన్న ఎం.శివ అను వెలిగండ్ల మండలానికి బదిలీ చేయగా ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల్లో జరిగేటట్లు చూస్తానే ఆయన అన్నారు. ఆయనను పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.



## ప్రజలకు మెరుగైనసేవలు అందించాలి

### - నియోజకవర్గ ఇన్చార్జ్ హనిమి రెడ్డి

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని అద్దంకి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. నాగులపాడు గ్రామానికి వచ్చిన ఆయన ముందుగా



దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలోని ప్రజలకు అందుతున్న సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



సచివాలయాల నుంచి ప్రజలకు అందించే సేవలలో ఉద్యోగులు నిర్లక్ష్యం చేయరాదని అన్ని రకాల సేవలను నిర్ణీత సమయంలో అందించాలని సూచించారు. అనంతరం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతి హనుమంతరావు ఇన్చార్జి హనిమి రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం :ఆర్డీవో



ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం అయినట్లు ఒంగోలు రెవెన్యూ అధికారి విశేశ్వరరావు తెలియజేశారు. శనివారం ఒంగోలు నియోజకవర్గనికి సంబందించిన సమీక్షా సమావేశాన్ని పొలిటికల్ పార్టీల ప్రతీ నిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ముఖ్యంగా జిల్లా కేందమైన ఒంగోలులో లేకింపు కేంద్రాలను పరిశీలన, స్ట్రాంగ్ రూముల పరిశీలన చెయ్యటం జరిగిందని తెలిపారు. అలానే ఎన్నికల కోడ్ ప్రకటించిన తరువాత రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఒంగోలు నియోజక వర్గానికి సంబందించిన అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పరిశీలన, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేసి 8 తేదిన ముసాయిదా ఓటరు లిస్టులు విడుదల చెయ్యటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాసిల్దార్ మురళి, కొత్తపట్నం డిటి అర్జున్ రెడ్డి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కటారి సంజీవ్, కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం. రమేష్, టీడీపీ స్వరూప్, కట్టా శ్రీదేవి, అధికారులు పాల్గొన్నారు.

# రెండోసారి టిడిపి నగర అధ్యక్షునిగా కొరారి నాగేశ్వరరావు

**28 మంది సభ్యులతో ఒంగోలు నూతన కమిటీని నియమించిన దామచర్ల జనార్ధన్**

**వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేస్తాం - కొరారి నాగేశ్వరరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండో సారి తెలుగు దేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షునిగా కొరారి నాగేశ్వరరావు నియమితులైయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బొల్లినేని వాసుకృష్ణను నియమించారు. శనివారం 28 మంది సభ్యులతో కూడిన ఒంగోలు నగర నూతన కమిటీని మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ నియమించి, ప్రకటించారు. ఈ మేరకు ప్రస్తుతం నగర అధ్యక్షునిగా కొన సాగుతున్న కొరారి నాగేశ్వరరావును మళ్లీ రెండో సారి నగర అధ్యక్షునిగా అవకాశం కల్పించారు. ప్రధాన కార్యదర్శిగా 7వ డివిజన్‌కి చెందిన బొల్లినేని వాసు కృష్ణని, ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెక్రటరీలు, అధికార ప్రతినిధి, కోశాధికారి మొత్తం 28 మంది సభ్యులతో జనార్ధన్ ప్రకటించారు. ఈ సందర్భంగా దామచర్లకు నూతన కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన నగర కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# జగన్ పాలనలో అందని ద్రాక్షాల కారుణ్య ఉద్యోగాలు

**ఎన్నికలవేళ కారుణ్యాలకు**

**కొత్త నిబంధనలు పెట్టిన జగన్ ప్రభుత్వం**

**మీడియాతో దళిత నేత నీలం నాగేంద్రరావు ధ్వజం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలవేళ కొత్త ఉద్యోగాలు ఇస్తానంటూ చెప్పిన జగన్ చనిపోయిన ఉద్యోగస్తుల వారసులకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాలను భర్తీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా కత్తిరేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. శనివారం తన కార్యాలయంలో నీలం నాగేంద్రం మాట్లాడుతూ మూడు నెలలుగా రాష్ట్రంలో కారుణ్య నియామకాలు జరపకుండా సంబంధిత ఫైల్లు కలెక్టర్ల వద్దే నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వ శాఖల ఉద్యోగస్తులు సర్వీసులో ఉండి చనిపోయినప్పుడు వారి వారసులకు కారుణ్య ఉద్యోగం ఇవ్వవలసి ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వ శాఖలతో పాటు జగన్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన సచివాలయాల సిబ్బంది చనిపోయిన వారి కుటుంబాలకు కూడా కారుణ్య ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. అలాగే ఆర్టీసీని కార్పొరేషన్ చేసినందువలన ఆర్టీసీలో చనిపోయిన ఉద్యోగస్తుల పిల్లలకు కూడా కారుణ్య ఉద్యోగాలు ఇవ్వవలసి ఉందన్నారు. ఆర్టీసీ, సచివాలయ సిబ్బంది మరణించినట్లయితే వారి వారసులకు కూడా కలెక్టరేట్ జనరల్‌పూల్‌లో ఉద్యోగాలు జిల్లాకలెక్టర్ ఇవ్వవలసి ఉందన్నారు. గత మూడు నెలల వరకు జిల్లా కలెక్టరేట్లో ఈ కారుణ్య నియామకాల ప్రక్రియ సజావుగానే సాగిందన్నారు. కానీ జగన్ నిర్వాకం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతిగా మారినందువలన కారుణ్య నియామకాలకు కాసులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కారుణ్య ఉద్యోగాలకు కొత్త నిబంధనలు పెట్టిన జగన్ దళితనేత నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. మూడు నెలలుగా ఫైల్లు కలెక్టరేట్లో ఆపేసిన ప్రభుత్వం ఈరోజు బరితెగించి కారుణ్య ఉద్యోగాలు ఇవ్వకుండా కొత్త ఎత్తుగడ చేపట్టిందన్నారు. కారుణ్య నియామకాలకు కూడా గ్రూప్ 4 లెవెల్‌లో పరీక్షలు నిర్వహించాలనీ నిర్ణయించిందన్నారు. పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగా శాఖలు కేటాయిస్తామని జగన్ ప్రభుత్వం మెలిక పెట్టిందన్నారు. మరలా ఈ విధానం కూడా ఇప్పుడు కాదని బహుశా ఎన్నికల తరువాత ఉండవచ్చని తాడేపల్లి ప్యాలెస్ నుంచి కలెక్టరేట్లకు అందిన సమాచారం. ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ కోవలోనే నిలిపివేయటం దళితుల మేనమామ జగన్ పాలనకు నిదర్శనం అన్నారు. జరిగిన సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కాకుమాను రవి బొమ్మల వంశీ మల్లెపూలు శాంత కుమార్ తదితరులున్నారు.

# ఎంపీడీవోగా ఫణికుమార్ నాయక్ బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల అభివృద్ధి అధికారిగా ఆర్.ఫణికుమార్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. శనివారం మండల పరిషత్ కార్యాల యంలో ఆయన కొత్తపట్నం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా పలనాడు జిల్లా, గురజాల మండలం నుండి ప్రకాశం జిల్లా కొత్తపట్నం బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన పి. సుజాత నెల్లూరు జిల్లా కొండాపురానికి బదిలీ అయ్యారు. మండల పరిషత్, ఎం.ఆర్.ఇ.జి.ఎస్ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డి బాల చెన్నయ్య, గృహ నిర్మాణశాఖ ఏఈ నాంచార్లు రెడ్డి, ఏపిఎం రజియా సుల్తానా బేగం ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వెళ్లి రికార్డును పరిశీలించి ఏపీవో సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కే పల్లెపాలెం సచివాలయాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు రెండు రోజుల్లో కుల గణన సర్వే నూరు శాతం పూర్తిచేయాలని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కూడా 100శాతం పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి, బాల చెన్నయ్య, గ్రామ సర్పంచ్ విశ్వనాధపల్లి ఆనందరావు, కే. పల్లెపాలెం గ్రామ కార్యదర్శి మణికంఠ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాగుంటకు బిసీ సంఘ నేతలు కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో బిసీ భవన్ ఏర్పాటుకు ఎంపీ లాండ్స్ నుండి రూ.50లక్షలు నిధుల మంజూరుపై బిసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులోని ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. రూ.50లక్షలతో అద్భుతమైన భవన్‌ను ఏర్పాటు చేసుకోవచ్చుని, నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాగుంటను కలిసిన వారిలో బిసీ నేతలు గోలి తిరుపతిరావు, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# వైసీపి ప్రముఖ నాయకులను కలిసిన దద్దాల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, వైసీపి అధిష్ఠానం ఇటీవల కనిగిరి నియోజకవర్గం వైసీపి ఇంచార్జిగా నియమించిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో పర్యటించి పలువురు వైసీపి ప్రముఖులను కలిసి తమ ఆశీస్సులు అందజేయాలని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా మండల వైసీపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వైసీపి జిల్లా కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న,పలువురు మండల నాయకులను కలిసి సన్మానించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నాయకులతో మాట్లాడారు. అనంతరం ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను పలువురు పూలమాలవేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్,పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, కనిగిరి జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, కటికాల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మండల వైసీపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లావైసీపి కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సిఎస్ పురం ఒకటవ ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న, వైసీపి యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి బ్రదర్స్, పులి రామిరెడ్డి, పలువురు మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నూతన కమీషనర్‌ను కలిసిన గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థకు నూతన జాయిన్ అయిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియపరచిన గద్దలగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ స్థానికంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్‌కి వివరించడం జరిగింది పనులను ఒక్కసారి పరిశీలించాలని ఆహ్వానం పలకడం జరిగింది. కమిటీ సభ్యులు ఓగిరాల రాధాకృష్ణ మూర్తి, ఆరిగ శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేష్ ఫోన్‌లో ఆప్యాయ పలకరింపు

జరుగమల్లి, మేజర్‌న్యూస్: జరుగుమల్లికి రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు శనివారం జరుగు మల్లీ ఎస్సీ కాలనీకి వచ్చిన సందర్భంగా అక్కడ గ్రామ వైసిపి యువనేత కనబడకపోవడంతో మంత్రి ఆ వ్యక్తి ఎటుపోయాడు రాలేదే అంటూ ఫోన్లో ఆ వ్యక్తికి సంప్రదించగా ఎక్కడికి వెళ్లావు ఇక్కడ లేవు నీ బదులు మీ డాడీని పంపించావా అంటూ మంత్రి ఆదిములపు సురేష్ బాబు ఫోన్లో సంప్రదించారు పంగులూరి వారి పాలెం గ్రామ వైసీపీ సీనియర్ నాయకుడు స్వల్ప ప్రమాదం జరగడంతో ఒంగోలు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళినట్టు ఫోన్లో సంప్రదించినట్లు ఆ యువ నాయకుడు తెలిపారు.

# నూతన యంపిడిఓ జి.కృష్ణయ్య బాధ్యతలు స్వీకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.కృష్ణయ్య తిరిగి భాద్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఒంగోలు జిల్లా పరిషత్ డిపిఆర్‌సి విభాగంలో డిప్యూటేషన్ మీద పనిచేస్తూ ఎన్నికల బదిలీలలో భాగంగా యంపిడిఓగా భాద్యతలు చేపట్టారు. ఇప్పటివరకు యంపిడిఓగా పనిచేస్తున్న రామచంద్రరావు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా యంపిడిఓగా భాద్యతలు చేపట్టిన జి.కృష్ణయ్యను పలువురు అధికారులు సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## వైయస్ షర్మిల రోడ్ షో ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు గంటా



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గంటా అంజి బాబు బాపట్ల పట్టణ కాపు కల్యాణ మండపం నందు జిల్లాలోని 6 నియోజకవర్గల కాంగ్రెస్ నాయకులతో 7వ తేదీ జరగబోయే రోడ్ షో గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో డైనమిక్ లీడర్ మన షర్మిల, ఆమె సంధించే ప్రశ్నలకు అధికార పార్టీ నాయకులకు మాటలు లేవు అని అన్నారు.ప్రతి కార్యకర్తను కలుపుకొని వెళ్లడమే మా లక్ష్యం అని తెలియజేశారు.పార్టీ బలోపేతను కృషి చేసిన ఎవరిని పార్టీ మర్చిపోదు.కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం వచ్చిందన్నారు.బాపట్ల గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అనిపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని తెలిపారు.

## తహసిల్దారు,రెవిన్యూ అధికారులకు సత్కారం



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయం లో తహసిల్దారు గా పనిచేస్తున్న తాహ సిల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు బదిలీ అయిన సంద ర్భంగా శనివారం ఆయనను సత్కరిం చారు.ఈ సందర్భంగా విఆర్వోలు,డీలర్లు కార్యాలయ సిబ్బంది శాలువాలతో, పూలమాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.అదేవిధంగ తహసిల్దారు కార్యాలయంలో టైపిష్టు గా పనిచేస్తూ రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందిన మహేష్ ను ఉత్తమ విఆర్వోలుగా గణతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతులమీదుగా అవార్డులను అందుకోనున్న వీఆర్వోలకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో కార్యాలయంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్వోలు కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## సీతారామపురంలో మన ఊరు - మన తెలుగుదేశం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలం సీతారామపురం గ్రామం బీసీ కాలనీ(కొష్టాలు) రాజుల కాలనీ లో శనివారం మద్దిపాడు మండల తెలుగుదేశం అధ్యక్షులు మండల జయంత్ బాబు ఆధ్వర్యంలో మన ఊరు మన తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలతో, అభిమానులతో మాట్లాడటం జరిగింది. 2024లో జరగబోవు ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలని, ఓటర్ వెరిఫికేషన్, కెఎస్ఎస్‌ల నియామకం గురించి చర్చించారు. జయంత్ బాబు మాట్లాడుతూ రేపు ఎన్నికల్లో అందర్నీ కలుపుకొని పోయి తెలుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. సీతారామపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు జరిగిన మంచి గురించి అందరికి వివరించాలని కోరారు. బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కూడా నిర్వహించారు.మహిళా శక్తి, అన్నదాత, ప్రత్యేక బిసి రక్షణ చట్టం, తల్లికి వందనం పథకాల గురించి, పెన్షన్ వివిధ కారణాలు వలన అందుకోలేని వృద్దులకు మూడు నెలలకి ఒకసారి కుడా పూర్తి మొత్తము చెల్లిస్తారు. గ్రామంలో ప్రధాన సమస్యలు గురించి చర్చించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ హరి కుమార్, గ్రామ సర్పంచ్ మండవ శివానంద రావు, మాజీ ఎయంసి ఛైర్మెన్ మండవరంగారావు, మండవ గోపిచంద్, కిరణ్, నాగరాజు, అద్దంకి ఆంజనేయలు, మాజీ సర్పంచ్ పేరవరపు వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సువర్ణ మాల మరణానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే

వేటపాలెం, మేజర్‌న్యూస్: దేశాయిపేట పంచాయతీలోని సిలోన్ కాలనీ సమస్యపై రెవెన్యూ పోలీసు వారు నిర్లక్ష్యం వలన వాచ్మెన్ రామకృష్ణారెడ్డి బెదిరింపు చర్యల వల్ల ఐద్వా నాయకురాలు షిలోన్ కాలనీ నాయకురాలు సువర్ణమాల మృతి చెందారు. అందువల్ల కాలనీ సమస్యలను అధికారుల నిర్లక్ష్య వైఖరి మరణానికి కారణమైన వాచ్మెన్ రామకృష్ణారెడ్డిపై చర్య తీసుకోవాలని తమపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కాలనీలో అక్రమంగా వాచ్మెన్ సాగు చేస్తున్న భూమిమాకు అప్పగించాలని సిలోన్ కాలనీలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యను పోలీసు వారు తప్పుదారి పట్టిస్తున్నారని, వాచ్మెన్ కరెంటు డిపార్ట్మెంట్ పేరు చెప్పి తమ కాలనీ భూమిని అక్రమంగా సాగు చేస్తున్నాడని కరెంటు డిపార్ట్మెంట్ వారు అతని సాగు నుండి తొలగించాలని తాము కోరుతుంటే, ఈ సమస్య కాలనీలో శాంతిభద్రత లోపించేలా మారిందని,ఈ కారణంగా వాచ్మెన్ రామకృష్ణారెడ్డి దుడుకు చేష్టలకు పోలీసు వారు అండగా ఉంటున్నారని కాలనీ స్థలాన్ని సర్వే చేసి సమస్యను పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులను కోరితే సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని నాయకులు చెప్పారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని గత సంవత్సరం 9వ నెలలో తమ స్థలం ఆక్రమణకు గురైందని సదరు స్థలంలో కరెంటు డిపార్ట్మెంట్ వాచ్మెన్ స్టలాన్ని ఆక్రమించి సాగు చేస్తున్నాడని తమ స్థలాన్ని తమకు ఇవ్వాలని వాచ్మెన్ సాగు చేయడం అపి వేయాలని కాలనీ వాసులందరూ గత సంవత్సరం సెప్టెంబర్ 3న కాలనీ వాసులందరూ రోజంతా ఆందోళన చేసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పలు పర్యాయాలు పోలీసువారికి కరెంటు



డిపార్ట్మెంట్ వారికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని జనవరి 3న వాచ్మెన్ రామకృష్ణారెడ్డి తమ కాలనీ చెందిన కోళ్లను చంపాడని, కొన్ని కోళ్ల కాళ్లని విరగొట్టాడని అడిగిన కాలనీ ఆడవారిని అసభ్య పదజాలంతో దూశించాడని, అవమానాలకు గురి చేశాడని మరోసారి వేటపాలెం మండల ఎస్సై గారికి ఫిర్యాదు చేశామనికానీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మరలా జనవరి 28న వాచ్మెన్ కాలనీలోని ఆడవారితో గొడవ పెట్టుకోవడంతో కాలనీ వాసులందరు మరలా పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. తనపై కేసు పెడుతున్నారని తెలిసి వాచ్ మాన్ రామకృష్ణ రెడ్డి పురుగు ముందు తాగినట్లు నారాయణ ఆసుపత్రిలో చేరి కాలనీవాసులపై కేసు నమోదు చేయించాడు. దీనితో వాచ్మెన్ ఐసియులో ఉన్నాడని అతని ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉందని కేసులో పేర్కొన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు స్టేషన్ రైటర్ కాలనీవాసులపై తీవ్ర ఒత్తిడి పెంచడంతో కేసులో ఉన్న నలుగురు అరెస్టు చేస్తున్నామని స్టేషన్కు వెళ్లిన వారిపై ఒత్తిడి తెచ్చారు. అందువల్ల సమస్యను వివరించడానికి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు దగ్గరకు సువర్ణమాలతో సహా కాలనీ వాసులందరూ వెళ్లారని వారి సమస్యలు విన్న వెంకటేష్ ఎస్ఐకు ఫోన్ చేసి ఓపెన్ స్పీకర్ పెట్టి మాట్లాడారని కానీ ఎస్సై వాచ్మెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని అతనికి ఏదైనా జరిగితే కాలని వారిదే బాధ్యత అవుతుందని, తెలుపుతూ, అతను మరణిస్తే అందరినీ అరెస్టు చేస్తామని తీవ్ర స్వరంతో వారిని హెచ్చరించారని, ఆ విషయం వింటూ అక్కడే ఉన్న కాలనీ నాయకురాలు సువర్ణమాల భయాన్దోళనకు గురై బీపీ డౌన్ కాగా కుప్పకూలిపోయారని, వెంటనే ఆమెను గోరంట్ల ఆసుపత్రికి తరలించామని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యానికి గుంటూరు జనరల్ ఆస్పత్రికి పంపగా అక్కడే ఆమె మృతి చెందారని వివరించారు.సదరు స్థలంలోకి వెళ్ళవద్దని వాచ్ మెన్ కు ముందు రోజే ఎమ్మార్వో కాలనీకి వచ్చిన సందర్భంగా చెప్పారని స్థలం వివాదం తమకు కరెంట్ డిపార్ట్మెంట్కు కాగా సదరు స్థలాన్ని కబ్జా చేయడానికి వాచ్మెన్ ఈ నాటకాలని ఆడుతున్నాడని తమ కాలనీ ఆడవారిని తిట్టి అవమానించి సువర్ణమాల మృతికి కారణమైన వాచ్మెన్ రామకృష్ణారెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. కాగా సమస్యలు పరిష్కరించకుండానే ఎం ఆర్ ఓ విధుల నుండి విరమణ అయ్యారని, పోలీస్ వారు మాకు వ్యతిరేజంగా ఉన్నారని, నిర్లక్ష్య ధోరణి అవలంబించిన రెవెన్యూ అధికారులు, పోలీస్ వారు, కరెంట్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన రిపార్టీయేటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బి.కొండయ్య, సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు డిమాండ్ చేశారు. సువర్ణమాల కుమారుడు మాట్లాడుతూ తన తల్లి మరణానికి కారణమైన వాచ్మెన్ రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు అల్లిరాణి, కాలనీ నాయకులు సత్యవేలు, శివనాడియన్, పి.కర్ణ, యువజన నాయకులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్ ఉద్యాన కళాశాల

బాపట్ల, మేజర్‌న్యూస్: డా.వై.యస్సా. ఆర్.హెచ్.యు.జీడి మామిడి పరిశోధన కేంద్రం కింద గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం చేస్తున్న డాఎం వై.ఎస్.ఆర్. ఉద్యాన కళాశాల చినలాటరపి విద్యార్థులు ఉద్యాన పంటల్లో అనుసరించవలసిన మెలకువలు చీడపీడ నివారణ గురించి రైతుకులకు అవగాహన కల్పించేందుకు కొత్త కావూరివారిపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద రైతు సదస్సు నిర్వహించారు .డాఎం వై ఎస్ ఆర్ ఉద్యాన కళాశాల చినాలటరపి అసోసియేట్ డీన్ డాఎఎస్ .ఎస్.విజయ పద్మ ముఖ్య అతిథిగ రైతు సరస్సులో



పాల్గొని వంగ, మిరప మరియు ఇతర పంటల్లో రైతులు చేపట్టవలసిన మెలకువలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు .తర్వాత డాఎవై.ఎస్.ఆర్.హెచ్.యు. జీడి మామిడి పరిశోధన కేంద్రం సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాఎం కే.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మల్లె మరియు కనకాంబరంలో వివిధ యాజమాన్య పద్ధతులు సూచించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాఎం వై. ఎస్ .ఆర్ .ఉద్యాన కళాశాల చినలాటరపి, డాఎం కే .జ్యోతిర్మయి మాధవి మాట్లాడుతూ వివిధ పంటల్లో తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు.డాఎం జి.స్రవంతి ,డాఎవై.ఎస్.ఆర్ .హెచ్ .యు.జీడి మామిడి పరిశోధన కేంద్రం కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ పంటలను ఆశించు పురుగులు వాటి సమగ్ర యాజమాన్య పద్ధతులు సూచించారు.ఈ సదస్సులో భాగంగా విద్యార్థులు సౌర నీటిపారుదల వ్యవస్థ ,వర్మి కంపోస్ట్, పుట్టగొడుగుల పెంపకం, పోలిహౌస్, హైడ్రో ఫోనిక్స్, సమీకృత వ్యవసాయం ,సాయిల్ ప్రొఫైల్, మెరుపులో జిగురు బట్టలు, వాటర్ ప్యూరిఫికేషన్, కొండ వాళ్ళు సాగు యొక్క నమూనాలు మరియు ఉద్యాన పంటల ద్వారా వివిధ ఉత్పత్తులు ఉదాహరణకు కరివేపాకు పొడి, కొత్తిమీర పొడి, ధనియాల పొడి ,మునగాకు పొడి ,మందారం ఆకు మరియు పూల పొడి, గోరింటాకు పొడి ,మిక్స్ ఫ్రూట్ జామ్, స్క్వాష్, డ్రై ఫ్లవర్ టెక్నాలజీ ప్రదర్శనను నిర్వహించారు.

## నేడు తెలుగుదేశం పార్టీ సమావేశం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌం డ్లో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయ వంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షు లు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నార. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొం టారు. మండలంలోని 23 పంచాయ తీల గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యవర్గం అనుబంధ సమస్తలైన తెలుగు యువత, తెలుగు మహిళ, బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, తెలుగు రైతు, లీగల్ సెల్, కమిటీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జులు ఐ టిడిపి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏపీకి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

దర్శి, మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదా, విభజన హామీలు, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో సీపీఎం కార్యకర్తల సమావేశం ఆ పార్టీ నాయకులు సందు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ - రాష్ట్రప్రజల ప్రయోజనాలు అనే అంశం పై ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో బిజెపి ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి పదేళ్లయినా అమలు కాలేదని, ఈ ఎన్నికలకు ముందుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందనీ అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి 2,18,816 కోట్లు కేటాయించి , 5 దక్షణాధి రాష్ట్రాలకు కలిపి 1,92,722 కోట్లు నిధులు కేటాయించడం సవతి తల్లి ప్రేమలాంటిదే అని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి పట్ల



కేంద్ర పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ బడ్జెట్ మరొకసారి యెత్తి చూపిందని తెలిపారు. అమరావతి రైల్వే నిర్మాణానికి కేవలం 1000 రూపాయలు కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు ఇంత అన్యాయం జరుగుతున్నా, ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేనలు నోరు విప్పకపోవడం ఆంధ్రులకు అవమానకరమని అన్నారు. వికసిత్ భారత్ అంటే ఇదేనా అని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో మరొక 50 వేల కోట్లు ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల్ని అమ్మేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. ఈ విధానాలను ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం దరిశి మండల కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద అనేక ఉద్యమాలు సాధించమని తెలిపారు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, రైతు, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు నిర్వహించే అన్ని ఉద్యమాలకు సిపిఎం అండదండగా ఉందని తెలిపారు. ప్రజా ఉద్యమాల అభివృద్ధికి ప్రజల నుండే విరాళాలు సేకరిస్తున్నామని ప్రజలు శక్తి మేరకు ఉద్యమ నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఈమని నాగేశ్వరరావు, ఉప్పు నారాయణ గోగు వెంకయ్య, టి.రంగనాయకులు, ఇత్తడి జాన్, టి.లక్ష్మి, ఎస్.రంగమ్మ, టి.పద్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయిన కారణంగా పట్టణంలో ట్రాఫిక్ అధికమవుతున్నదని ఆ పనులను త్వరితగతిన



చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే కనిగిరి మున్సిపాలిటీలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు ఉండదన్నారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు త్వరగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యను త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామి ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్)ఆధ్వర్యంలో 'తెల్ల మహాలక్ష్మమ్మ' కు ఘనసన్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి గురుకుల పాఠశాలలో సూపరిటెండెంట్‌గా పనిచేస్తున్న తెల్ల మహాలక్ష్మమ్మకు గణతంత్ర్య దినోత్సవంనాడు కలెక్టరు దినేష్



కుమార్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చీమకుర్తి గురుకుల పాఠశాల ఆవరణలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్) ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సూపరిటెండెంట్ తెల్ల మహాలక్ష్మమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొంతా ఏసుదాసు, జిల్లా ఎంఇఎఫ్ నాయకులు యాకోబు మాష్టరు, స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా ఎంఇఎఫ్ అదనపు కార్యదర్శి ఎల్.కోటేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ రోశయ్య, ఎంఇఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ప్రకాష్, ఎంఇఎఫ్ జిల్లా లీగల్ అడ్వైజరు పి.బాబు, ఎంఆర్‌పియస్ మండల నాయకులు సాల్మన్, జడా విజయ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట సహకారంతో విఠలాపురం గ్రామంలో అభివృద్ధి పనులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మాగుంట సహకారంతో తాళ్లూరు మండలం విఠలాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రమణాలవారిపాలెం గ్రామంలో ముస్లిం స్మశాన వాటిక, ఈద్గాలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారం



భించిన సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి, ముస్లింలు, కాశిం వలి ఖాసీం వలి, బూత్ కన్వీనర్ కాలేషావలి, స్కూల్ మాజీ ఇసుబు వలి, మస్తానవలి, కాలేషావలి, మదర్ సాహెబ్ మౌలాలి పాల్గొన్నారు.

## తహసీల్దార్ రమణయ్య హత్యా నిందితులను శిక్షించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిన్న విశాఖపట్నం రూరల్ తహశీల్దార్ రమణయ్య హత్యకు నిరసనగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధ్యక్షులు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం



జరిగింది. తహశీల్దార్ రమణయ్యను హత్య చేసిన దుండగులును అరెస్ట్ చేసి కఠినమైన చర్య తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రేపు విజయవాడలో జరిగే అత్యవసర సమావేశం జరగుతుంది. ఈ సమావేశంలో తదుపరి కార్యాచరణ ప్రకారం నిరసన కార్యక్రమం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధ్యక్షులు పూతకోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి జే.దానియేలు, కలెక్టరేట్ సెక్రెటరీ వెంకటేశ్వర రాజు, కాశయ్య, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరం

## ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య

అద్దంకి, మేజర్ న్యూస్: విద్యార్థులకు విద్య తో పాటు క్రీడా స్ఫూర్తి కూడా చాలా అవసరమని ప్రముఖ న్యాయవాది బత్తుల రామకోటయ్య అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నందు శనివారం క్రీడా సమావేశం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి న్యాయవాది రామకోటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన క్రీడల యొక్క ప్రాముఖ్యతను, గొప్పతనాన్ని ప్రసంగించారు. ఆటలు ఆడటం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని క్రీడల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. విద్యార్థులకు విద్య తో పాటుగా క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని తెలియజేస్తూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చైతన్య పాఠశాలలో నిర్వహించటం అభినందనీయమని అన్నారు. క్రీడల పట్ల విద్యార్థులు చిన్నతనం నుండే అవగాహన కలిగి ఉండాలని ఆటలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు దృఢంగా ఉంటారని పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ఐ



అనిల్ కుమార్, కోఆర్డినేటర్ 2 శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ అంజుమ్, సీ బ్యాచ్ ఇన్చార్జి శ్రీహరి, డీన్ కోటయ్య, ఏవో నారాయణస్వామి, ప్రైమరీ ఇన్చార్జిలు విజయలక్ష్మి, సురేఖ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాధా, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జిని కల్సిన మున్సిపల్ కమీషనర్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబును నూతన మున్సిపల్ కమీషనర్ విజయ్ సారధి కలుసు కున్నారు. ఒంగోలులోని కరణం వారి నివాస గృహంలో శనివారం మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన విజయ్ సారధి కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు విజయ్ సారధికి మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేయాలని పలు సూచనలు, సలహాలు అందజేశారు.



## మెప్మా ఆర్పీల సమస్యలను పరిష్కరించాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత 25 సంవత్సరాల నుంచి పట్టణ పేదల నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మెప్మా ఆర్పిల సమస్యలు శనివారం గిద్దలూరు మెప్మా సిటీ మేనేజర్ ప్రసాద్‌కి మెప్మా ఆర్పిల సంఘం తరపున వారి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీల సంఘం సిఐటియు అనుబంధం అధ్యక్షురాలు



జి.పద్మ, కార్యదర్శి పి.సాయి లక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కు రద్దు చేయాలని, మెప్మా ఆర్పీలందరికీ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎస్ఎల్ఎఫ్‌ల మిర్చి ఆపాలని అన్ని రకాల బకాయిలు చెల్లించాలని 15 సంఘాలలోపు ఉన్న ఆర్పి లందరికీ గౌరవేతనం ఇవ్వాలని ఎస్ఎల్ఎఫ్ మిర్చిల వల్ల ఉపాధి కోల్పోయిన ఆర్పిలందరికీ నష్టపరిహారం ఇవ్వాలని పొదుపు సంఘాలకు ఐదు లక్షల వరకు వడ్డీ రాయితీ ఇవ్వాలని 20 లక్షల వరకు జీరో వడ్డీ రాయితీ డ్వాక్రా సభ్యులతో బలవంతపు వస్తువులు కొనుగోలు ఆపాలని ఆర్పీలందరికీ ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీల సంఘం నాయకులు ఎస్కే ఫాతిమా, డి.రూతమ్మ, ఎస్కే గౌసియా, మహేశ్వరి, బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## మీ విజయానికి మా మద్దతుంటుంది

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు విజయానికి మా మద్దతు ఉంటుందని 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం మరియు పైడి రాజేష్‌తో పాటు గరికపాటి సుధీర్ అన్నారు. ఒంగోలులోని కరణం వారి నివాస గృహంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కోండ్రు బాబ్జి అధ్యక్షతన సల్లూరి సత్యానందం, పైడి రాజేష్, గరికపాటి సుధీర్‌లు కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా సల్లూరి సత్యానందం, పైడి రాజేష్, గరికపాటి సుధీర్‌లు మాట్లాడుతూ కరణం



వెంకటేష్‌బాబు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై మద్దుతు తెలుపు తున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కరణం వెంకటేష్‌బాబు విజయానికి మా వంతు పూర్తి సహాయ, సహకారాలో అందజేస్తూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో యాతం మేరిబాబు, బండికళ్ళ నరేష్ తదితర వైసీపీ నాయకులున్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మట్ పెట్టుకోవటం వలన కలుగు ప్రయోజనములగురించి వివరిస్తూ బైక్ ర్యాలీని నిర్వహిచుట జరిగినది. ఈ కార్యక్రమము కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా రూరల్ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీని నిర్వహిచుట జరిగినది.



ఈ యొక్క కార్యక్రమములో భాగంగా కావలి ప్రాంతీయ రవాణా శాఖాధికారి వై సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మోటార్ బైక్ ఆక్సిడెంట్స్ వలన దాదాపు 400-500 మంది చనిపోతున్నారని అందులో ముఖ్యముగా 18 నుండి 30 ఏళ్ల వయసు ఉన్న యువత చనిపోతున్నారని, మోటార్ బైక్ నడిపేటప్పుడు తప్పని సరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్స్ ధరించవలెనని తెలియచేసారు. కందుకూరు ఎం.వి. ఐ ఎస్ కె . ఎండి. రఫీ మాట్లాడుతూ ఏదైనా సందర్భంలో ప్రమాదం జరిగినపుడు ప్రతి ఒక్క పౌరుడు తమ యొక్క భాద్యతగా స్పందించి వారికి ప్రధమ చికిత్స అందేవిధంగా చూడవలెనని, బైక్ పై వెళ్ళేటప్పుడు మితిమీరిన వేగంతో వెళ్ళవద్దు అని, రోడ్ పై వాహనం నడుపునపుడు తగు జాగ్రత్తతో ఎదుటి వాహనములను గమనిస్తూ ప్రమాదములు బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానమునకు చేరవలెనని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు రూరల్ ఎస్.ఐ పి. నరేష్, రూరల్ ఏ.ఎస్.ఐ కె. శ్రీనివాసులు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు దిరిశవంచ పాఠశాల విద్యార్థులు ఎంపిక

కనిగిరి, మేజర్‌న్యూస్: గత ఏడాది డిసెంబర్ నెల 24, 25, 26వ తేదీలలో తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ కనపరిచిన దిరిశవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



విద్యార్థినులు వి.హరికావ్య, బి.ఆశ్రిత జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ జ్యోతి బాబు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. పోటీలకు ఎంపికైన విద్యార్థినులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.జ్యోతి బాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్నెల శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అభినందనలు తెలియజేశారు.

## పంగులూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు, ఓటర్లకు, ఎన్నికల అధికారులకు కావలసిన సౌకర్యాలు అక్కడ ఉన్నాయా లేవా అని తెలుసుకునెందుకు శనివారం అధికారులు ఎన్నికల కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని పంగులూరు గ్రామంలో ఆరు ,చిన్నమల్లవరం గ్రామంలో ఒకటి ,ఆరికట్ల వారి పాలెం లో ఒకటి, కళ్ళం వారి పాలెం లో ఒకటి, బూదవాడలో మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ 12 కేంద్రాల్లో ఆరికట్ల వారి పాలెం



పోలింగ్ కేంద్రం మాత్రమే సమస్యాత్మకమైందని, మిగతా వాటితో ఎలాంటి ఇబ్బంది లేదని సెక్టార్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి కే .సుబ్బారెడ్డి తెలిపారు. పోలింగ్ కేంద్రాల దగ్గర రాళ్లగుట్టలు గాని, కర్రలు కట్టెలు ఉండరాదని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటప్పుడు ఎలాంటి దాడులు దౌర్జన్యాలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా పరిశీలన చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మంచినీళ్లు, బెంచిలు, కుర్చీలు మొదలైనవి ఉన్నాయా లేవా అని పరిశీలించారు. పరిశీలించిన 12 కేంద్రాల్లో సౌకర్యాలు అన్ని ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్ సుబ్బారెడ్డి తో పాటు, కానిస్టేబుల్ పి.వి. స్వామి, వీఆర్‌ఏ కొనతం సుబ్బారావు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం హాలు నందు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన తాళ్లూరు మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుంది. తాళ్లూరు మండలంలోని అన్ని ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు జిల్లా ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులందరూ వారి నివేదికతో పాటు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కేవై కీర్తి తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన బాధితుడుని పరామర్శించిన ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలంలోని కల్లం వారి పాలెం గ్రామానికిచెందిన గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల బైకు ప్రమాదంలో కాలు విరగడంతో అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జి పానెం హని మిరెడ్డి శనివారం పరా మర్శించారు. ఆయన



ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీవీ కృష్ణారెడ్డి,స్వయంపు హనుమంత రావు, జంపనిరాజా, స్వయంపు సురేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో జట్టు విజేతలను అభినందించిన ఇంచార్జ్జి దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రీడల్లో నంబర్ వన్‌గా ఉండాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ద్వారా క్రీడలను ప్రోత్సహించేందుకు యువతకు పెద్దపీట వేశారని కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక



ఎంపిడిఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో ఖోఖోలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారిణులను శనివారం ఆయన అభినందించారు. ఈ సంధర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ యువతను ప్రోత్సహించేలా భావితరాలకు మంచి భవిష్యత్తు అందించేలా అహర్నిశలు తపించే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అని అన్నారు. యువత క్రీడల్లో రాణించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరు నలుదిశలా వ్యాపించేలా యువత తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైసీపీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచులు కాసుల గురవయ్య, ఎం. బాబు, వెంకటయ్య, వైసీపి నాయకులు శ్రీధర్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, వెలిగండ్ల మాజీ జడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## మాగుంట చారిట్రబుల్ ట్రస్ట్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఎంతో ఉపయోగకరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి బ్రదర్స్ స్కూల్ నందు మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మాగుంట చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలకు పొందవచ్చు అని ఆయన అన్నారు. కనిగిరి ప్రాంతానికి మాగుంట కుటుంబం వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని వారు చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. పట్టణంలోని మహిళలు అందరూ ఉచితంగా కుట్టు మిషన్ నేర్చుకుని అభివృద్ధి చెందాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ పట్టణంలోని బలహీన వర్గాల మహిళలు ఆర్థికంగా తమ సొంత జీవనోపాధి పొందేందుకు ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా వారికి సహాయపడుతుందని అన్నారు. కుట్టు మిషన్ ఉచిత శిక్షణ అనంతరం శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్ పంపిణీ చేయడం




జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దేవకి సత్యవతి, దేవకి రాజీవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, వైసిపి పట్టణ యూత్ అధ్యక్షులు డాక్టర్ నాయబ్ రసూల్, వైసిపి నాయకులు దాసరి మురళి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, మన్సూర్, కనమర్లపుడి లక్ష్మి, నాయిబ్ రసూల్, గృహ సారథులు నాగూర్ బి, భారతి, నాగమణి, షకీలా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం కాంగ్రెస్ పార్టీ బరిలో తిమ్మారెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో నిలిచేందుకు ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మారెడ్డి వెంకట రామిరెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపా దించుకున్న వెంకటరామిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికెట్ దక్కించు కునేందుకు పావులు కదుపుతున్నట్లు



సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, నాయకులు సహకరించాలి

### - నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి

అద్దంకి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివి సునీల్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రత్యేక నియమితులైన ఆయనకు అద్దంకి నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమితు లయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఆయన శనివారం సాయంత్రం అద్దంకి రెవెన్యూ కార్యాలయానికి వచ్చారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో ఎక్కువ కాలం పని చేశానని ఈ ప్రాంతంలో పనిచేయటం ఇదే తొలిసారిగా తెలిపారు. జిల్లాలోనే అత్యధిక ఓటర్లు కలిగిన అద్దంకి నియోజకవర్గంలో ఎటువంటి ఆటంకం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాలా అందరూ సహకారం అందించాలని ఆయన కోరారు.

## మత్తాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత వైసీపీదే

చీరాల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌ను మత్తాంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఒక ప్రకటనలో ఎంఎం కొండయ్య మాట్లాడుతూ కల్తీ మధ్యం అమ్మకాలలో, గంజాయి ఉత్పత్తిలో ఆంధ్రాను నెంబర్-1 గా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి నిలబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి సభకు ఇంటర్మీడియట్ పరీక్షలను సైతం వాయిదా వేయడాన్ని ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ ఖాళీలు మొత్తం 50,892 పోస్టు లను మాత్రమే విడుదల చేయడం నిరుద్యోగులను వచించడం కాదా అని



ఎంఎం కొండయ్య ప్రశ్నించారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగేళ్ళ పాలనలో జగన్ చేసింది ఏమిలేదని, జగన్ నిర్వాకంతో దేశ వ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే, ఏపీలో 24శాతం ఉందని గుర్తు చేశారు. జగన్ సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షలను వాయిదా వేసి, విద్యార్థుల జీవితాలతో జగన్ చెలగాటమాడుతున్నాడని మండి పడ్డాడు. ఇలాంటి అరాచక పాలన చేస్తున్న వైయస్ జగన్మోహనరెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## అంబేద్కర్ పేరు తీసేసి జగన్‌పేరు పెట్టడం దురదృష్టకరం

చీరాల, మేజర్ న్యూస్: అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం పేరును తొలగించి జగన్ విదేశీ విద్యా దీవెనగా మార్పు చేయడం దురదృష్టకరమని విఠల్‌నగర్ సచివాలయ వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ కొణిదల విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమీషనర్ విజయ్ సారథిని కొణిదల విజయ్ కుమార్ కలుసుకుని తన ఉద్యోగానికి రాజీనామా పత్రాన్ని అంద జేశూరు. ఈ సందర్భంగా కొణిదల విజయ్ కుమార్ మాట్లా డుతూ తాను హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సమాజ శాస్త్రంలో ఎంఏ, ఎంఫిల్, పిహెచ్‌డి విద్యను పూర్తి చేశానని, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్



ప్రెసిడెంట్‌గా పనిచేశానని, ప్రస్తుతం విఠల్‌నగర్ సచివాలయ వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయానికి మరియు విదేశీ విద్యా నిధి పథకానికి అంబేద్కర్ పేరు మార్చినందుకు నిరసనగా తాను రాజీనామా చేశానని కొణిదల విజయ్‌కుమార్ అన్నారు.

## మానవతా సేవా సంస్థ ముందుంటుంది

చీరాల, మేజర్ న్యూస్: నిరుపేదలకు గుర్తించి వారికి మౌళిక సదుపాయాలను అంద జేయడంలో మానవతా సేవా సంస్థ ముందుంటుందని సంస్థ అధ్యక్షుడు ఎ నాగవీర భద్రాచారి అన్నారు. స్థానిక పాపిరాజుతోట రాధాకృష్ణ మందిరం సమీపంలో ఉన్న నిరు పేదలకు మానవతా సేవా సంస్థ మరియు రాధాకృష్ణ మందిర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ నాగవీర భద్రాచారి మాట్లా డుతూ నిరుపేదలకు తమ వంతు సాయం అందజేస్తూనే ఉంటామని అన్నారు. ఈ



కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బత్తుల బ్రహ్మారెడ్డి, రాధాకృష్ణ మందిరం కమిటీ అధ్యక్షుడు నల్లూరి బ్రహ్మం, గాదె హరిహరరావు, పి శివాంజనేయ ప్రసాద్, కొటక్ బ్యాంకు విశ్రాంత మేనేజర్ లక్ష్మణరావు, జగన్‌మోహనరావు తదితర సంస్థ ప్రతినిధులు, రాధాకృష్ణ మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థిని తన ప్రతిభను చాటాలి

### –నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పదో తరగతి టాలెంట్ పరీక్షలు ప్రతి ఒక్క విద్యార్థి తన ప్రతిభను చాటాలని నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో శనివారం టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్టు పోస్టర్‌ను జేఏసీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి



15వ తేదిన టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తునానరని, ప్రతిభను చాటిన పేద విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్, జిల్లా అధ్యక్షుడు దుడ్డు మార్క్, రత్నరాజు, కరుణాకర్, కృషణ తదితర జేఏసీ ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ విజేతలుగా కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి సమాజంలో గుర్తింపు తీసుకురావడానికి చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జిల్లాస్థాయి బాలికల షటిల్ బ్యాడ్మింటన్ విజేతలుగా మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యానవన కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒంగోలులో జరిగిన జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో కదిరిబాబురావు కళాశాలకు



చెందిన కె.కృప,పి.వెన్నెల అను విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచి అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులచే బహుమతులు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి విజేతలుగా ప్రతిభ కనబరచి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చినందుకు క్రీడాకారులు కె.కృప, పి.వెన్నెలలను అదేవిధంగా పీఇటిలను విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, డీన్స్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, డాక్టర్ పి. వీరన్నగౌడ్, అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

## మరియమ్మ చిత్రపటానికి మంత్రి ఆదిమూలపు ఘన నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో జరుగుమల్లి ఎస్సీ కాలనీ చెందిన బలికూర మరియమ్మ ఇటీవల అనారోగ్యం వచ్చింది. శనివారం దశదిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి మరియు పూలపాలక శాఖ



మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు బలికూర మరియమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మంత్రి వెంట మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ స్థానిక సర్పంచ్ కే.పున్నారావు నందనవనం సొసైటీ అధ్యక్షుడు కొమ్మలపాటి మధుబాబు, పచ్చవ ప్రెసిడెంట్ కే.కృష్ణ, ఎడ్లూరుపాడు వైసిపి నాయకుడు సిహెచ్ సురేష్, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, జిల్లా ప్రచార కమిటీ కే.ప్రశాంత్ రెడ్డి, జరుగుమల్లి మాజీ సర్పంచ్ హరిబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ మెడల్ సాధించిన మైనంపాడు క్రీడాకారులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా శుక్రవారం ఒంగోలు మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉమెన్ క్రికెట్‌లో సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు డైట్ కాలేజ్ విద్యార్థులు సిల్వర్ మెడల్ సాధించారని డైట్ ప్రిన్సిపాల్ అత్తోటి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు డైట్ నుంచి మొట్ట మొదటిసారిగా పోటీలకు వెళ్లి జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడం సంతోషకరమని



తెలిపారు వీరికి కోచింగ్ ఇచ్చిన పిఇటి టి.రవికుమార్‌ని అభినందించారు గెలుపొందిన క్రీడాకారులను సంతనూతలపాడు ఎంపీడీవో రాఘవేంద్రరావు మైనంపాడు పంచాయతీ సెక్రెటరీ డి.వెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ స్టాఫ్ పాండు పాల్గొన్నారు.

## రజక అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో గల మడియాల స్వామి గుడి ఆవరణలో రజక సేవా సంఘం నూతన కార్యవర్గం



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా కొమరోలు శ్రీనివాసులు, అలసందలపల్లె పాండు, రజక సంఘం అధ్యక్షులుగా పాలకవీటి బాల చెన్నయ్య, కార్యదర్శి సలిజాముల పెద్ద కాదరయ్యని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణంలోని రజక సోదరులందరూ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తా

### - మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుల్లి, మేజర్‌న్యూస్: ప్రజలకు సేవ చేయడం కోసమే కొండేపి నియోజకవర్గంలో వైసీపీ సమన్వయకర్తగా రావడం జరిగిందని ప్రజలు సహకరించాలని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం జరుగుమల్లిలో ఎస్సీ కాలనీలో మరియమ్మ దశదిన కార్యక్రమంలో వచ్చిన సందర్భంగా అక్కడ కాలనీ ప్రజలు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా స్మశానం స్థలము బాట మరి కొంతమంది చర్చి ఏర్పాటుకు వారు సమస్యలపై మంత్రిని కలవడం జరిగింది. దీంతో భాగంగా జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు మా కాలనీలో సమస్యలు మా గ్రామంలో సమస్యలు మీరే పరిష్కరించాలని అది మీకు మాత్రమే సాధ్యమవుతుందని మంత్రిని మొరపెట్టుకున్నారు. స్పందించిన మంత్రి ఆదిమూలపు సురేష్ తప్పకుండా గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి సమస్య పరిష్కారం మార్గం అయ్యే విధంగా ఖచ్చితంగా చేసి పెడతానని ప్రజలు సహకరించాలని ఆయన సందర్భంగా తెలిపారు. ఈయన వెంట మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల జెసిఎస్ కన్వీనర్ టి.రామచంద్రయ్య, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, మధు, సురేష్ కృష్ణ పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రం అధ్యాపకురాలు జాలాది మైత్రికు సన్మానం

కందుకూరు, మేజర్‌న్యూస్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం సీనియర్ అధ్యాపకురాలు జాలాది మైత్రి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెను కళాశాల స్టాఫ్ క్లబ్ ఘనంగా



సన్మానించారు. మైత్రి 1989లో పాఠశాల ఉపాధ్యాయులుగా ఉద్యోగాన్ని పొంది డిగ్రీ కాలేజ్ లెక్చరర్ గా పదోన్నతిని పొంది గత ఎనిమిది సంవత్సరాలుగా టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్ కొనియాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరు మాజీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ లూథరన్ మైత్రి శ్రమించే తత్వాన్ని, క్రమశిక్షణ విధానాన్ని ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో వికసిత సంకల్ప యాత్ర బ్రోచర్ ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను జాతీయ విస్తృత ప్రచార పథకాలు ప్రజలకు తెలియజేసేందుకు శనివారం స్థానిక రెడ్డిబజారులోని సచివాలయం ఆవరణలో వికసిత భారత్



సంకల్ప యాత్ర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాలెండరు మరియు వికసిత సంకల్ప యాత్ర బ్రోచర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఎన్.ఈశ్వరరాజు, బిజేపి పట్టణ అధ్యక్షులు శంకర్ మరియు ఇతరశాఖల అదికారులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోస్టల్ సేవలపై అవగాహన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పోష్టాఆఫీసు ఆవరణలో శనివారం విద్యార్థులకు సబ్ పోష్టుమాష్టర్ కె.రామారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోష్టల్ శాఖ చేపటుతున్న సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లెటర్



బుకింగ్, మనియార్డర్స్, సేవింగ్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్లు, ఎస్ఎస్ఏ, టిడి, ఎన్.యస్.సి.బాండ్సు తదితర విషయాలపై విద్యానికేతన్ స్కూల్ షుమారు 100 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌పోష్టుమాష్టరు కె.రామారావు, పిఏ.వాసుబాబు, మస్తాన్‌వలి (గాంధీ) మరియు పోష్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి తహశీల్‌దారు 'పిన్నిక మధుసూదనరావు' కు ఘనసన్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పిన్నిక మధుసూదనరావు సుదీర్ఘ కాలం చీమకుర్తి మరియు సంతనూతలపాడు (ఎఫ్ఏసి) మండల తహశీల్‌దారుగా పనిచేసి ఎన్నికల బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లుతున్నందున తహశీల్‌దారు పిన్నిక మధుసూదనరావును చీమకుర్తి తహశీల్‌దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన చీమకుర్తి మరియు సంతనూతలపాడు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి డిప్యూటీ తహశీల్‌దారు సాయి, శాంతి,



సంతనూతలపాడు ఎన్నిక డి.టి.శీలం శ్రీనివాసరావు, ఆర్ఎస్‌డిటి సుభాని, ఏయస్ఓ రామచంద్రరావు, ఆర్.ఐ.శివరామిరెడ్డి, మండల సర్వేయరు రాజేష్, సీనియర్ అసిస్టెంట్ కొండారెడ్డి, రమణయ్య, ఏపివిఆర్ఓ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి, చీమకుర్తి మరియు సంతనూతలపాడు రెవిన్యూ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామ సర్వేయర్లు మరియు రెవిన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల రాయుళ్లు అరెస్టు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతవరం పంచాయతీ పరిధిలో గల పసుకుదురు గ్రామం పొలాల్లో కోడి పందెములు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులును అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై ఏ, నాగేశ్వరరావు తెలిపారు. అరెస్టు



చేసిన కోడి పందాల రాయుళ్ల వద్ద నుండి రెండు కోళ్లు, రూ.17,200లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## ట్రాన్స్‌ఫారంలో రాగివైర్ చోరీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫారంలోని వైర్ చోరికి గురి అయ్యింది. ఆగ్రామానికి చెందిన గజ్జెల వెంకటేశ్వర రెడ్డి పొలంలో గల ట్రాన్స్ ఫారంలోని రాగి వైర్ చోరికి గురి అయ్యింది. ట్రాన్స్ ఫారంను పగల గొట్టి అందులో అందులో గల రాగి వైరన్ తీసుకెళ్లారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ మల్లికార్జునరావు

పొదిలి ,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ ను శనివారం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన డి మల్లికార్జున రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ప్రజా పోరాటాలకు బాసటగా సిపిఐ పార్టీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రజా పోరాటాలకు బాసటగా నిలబడే పార్టీ సిపిఐ పార్టీ అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాల్లో సిపిఐ పార్టీ నాయకులు పోరాట ఉద్యమ నిధికి శ్రీకారం చుట్టారు. మొదటగా దోర్నాల్లోని సిపిఐ పార్టీకి విరివిగా విరాళలిచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి మానేపల్లి విశ్వరూపాచారి, ృ బాణాల రామయ్య, రైతు సంఘం మన్నే సాంబశివరావు, గుమ్మ రాజయ్య, పూర్ణకంటి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర క్రీడ కార్యక్రమాలలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని ఐదవ సచివాలయం టీం వాలీబాల్ ఆటలో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో గెలుపొందింది. గిద్దలూరు వాలీబాల్ జట్టు. బంధుల్ దొడ్డి బజార్లో గల ఐదవ సచివాలయం టీం జిల్లాలో రెండో



స్థానంలో నిలిచింది. పొట్టిపల్లె అర్జున్ ఆధ్వర్యంలో వాలీబాల్ టీము విజయం సాధించింది.

## బాధ్యతలు స్వీకరించిన సిఐ వీర సోమయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు అర్బన్ నూతన సిఐ వీర సోమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరులో విధులు నిర్వహిస్తున్న వీర సోమయ్య బదిలీపై గిద్దలూరు అర్బన్ సిఐగా వచ్చారు. గిద్దలూరు పట్టణం పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ట్రాఫిక్ సమస్యపై కట్టుదిట్టంగా వ్యవహరిస్తామని సీఐ వీర సోమయ్య వెల్లడించారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శాంతి భద్రతల విషయంలో విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలు పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం జరిగింది. పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ కావటంతో ఎస్.హెచ్.ఓ.గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు



సమస్యాత్మక, తీవ్రసమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీస్‌ల నిఘా ఉంటుందని, వారిని బైండోవర్ చేయటం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణకు ఒక కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా ఉదయం నుంచి రాత్రి వరకు డ్యూటీలో ఉంటారని తెలిపారు. నైట్ బీట్ పెంచుతామన్నారు. బాదితుల పిర్యాదుల పరిష్కరించేందుకు దృష్టిసారిస్తామన్నారు. రిసిప్షెను వ్యవస్థను మెరుగుపరచుతామన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణ, మహిళల భద్రత, విజిబుల్ పోలీసింగ్ తదితర అంశాలపై దృష్టిసారిస్తానని సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు విలేకర్లకు తెలియజేశారు.

# ఎంపి ల్యాండ్స్‌తో సిమెంట్ రోడ్లు

## కొత్తపట్నం రోడ్డులో సీసీ రోడ్లను ప్రారంభించిన మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎంపి ల్యాండ్స్‌తో నగరంలోని కొత్తపట్నం రోడ్డులోని ముస్లిం బరియల్ గ్రౌండ్స్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్లను శనివారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. మాగుంటతో పాటు నగర మేయర్ గంగాడ సుజాత కూడా పాల్గొన్నారు. ముందుగా అతిథులను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పసుపులేటి శ్రీను, జిలాని, మాబు, షైక్ అన్సర్, అమీద్, తదితర నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో వైద్యుల సమస్యల గళం వినిపించాలి

## – ఎంపి మాగుంటను కోరిన ఐఎంఏ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :దేశంలో వైద్యులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు సవరించాలని పార్లమెంట్ సమా వేశాలలో చర్చించాలని, డాక్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టుటకు సమగ్రమైన పటిష్టమైన చట్టాలు రూపొందిం చాలని, పార్లమెంట్ సమావేశాల్లో వైద్యుల గళం వినిపించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఐఎంఏ బృందం కోరింది.

శనివారం మాగుంటను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వైద్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మాగుంటకు వివరించారు. మాగుంటను కలిసి వారిలో ఐఎంఏ ప్రతినిధులు మాజీ అద్యక్షులు డా.మన్నె వీరయ్య చౌదరి, ఎస్‌డబ్ల్యుసీ సభ్యులు, సమన్వయ కర్త డా. జాలాది మణిబాబు, అధ్యక్ష,కార్యదర్శులు డా. ఝాన్సీ, డా. శ్రావణి, డాక్టర్ శ్రీదేవి, డా. వేణుగోపాల రెడ్డిలు ఉన్నారు. అనంతరం ఢిల్లీలో ఐఎంఏ జాతీయ కార్యవర్గం జరిపే సన్మాన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు.





# భవిష్యత్తు మనదే: షేక్ రియాజ్

**టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం తథ్యం**

**అభ్యర్ధుల గెలుపుకు శ్రమించాలి**

**ఎస్‌కొండ మండల వైసీపి ట్రేడ్ యూనియన్ నేతలు, మహిళలు జనసేన తీర్ధం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: భవిష్యత్ మనదే, టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధీమాను వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సింగరాయ కొండ మండల వైసీపీ ట్రేడ్ యూనియన్ నేతలు జనసేనలోకి చేరారు. ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో జనసేన తీర్ధం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీలోకి చేరిన వారు నాయకులు ఎస్డి.ఖాజా యూసుఫ్, మూలగుంటపాడు 9వ వార్డ్ మెంబెర్ ఎస్డి తస్లీమ్, వైస్సార్సీపీ సింగరాయకొండ నాయకులు, షేక్ కరీం భాషా, పి. మల్లికార్జున, షేక్ ఖాజావలి, పలనీ రాజా, పలనీ రామచంద్ర, పలనీ యుగంధర్, షేక్ రసూల్, వైస్సార్సీపీ మహిళ నాయకులు రజియ తదితరులు ఉన్నారు. అనంతరం షేక్ రియాజ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం అని ధీమాను వ్యక్తం చేశారు. అభ్యర్ధుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో నుండి జనసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా శ్రమించాలని సూచించారు. భవిష్యత్తు మనదేనని, ఎవ్వరూ అధైర్యపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 9న కలెక్టరేట్ ప్రాంగణంలో జాషువ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

## కరపత్రాన్ని ఆవిష్కరించిన కమిటీ సభ్యులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 9వ తేదీన ప్రకాశం భవనం ఆవరణలోని జాషువ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరుగుతున్నట్లు గుర్రం జాషువ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, ఎండ్లూరి రవి కుమార్ మాదిగ తెలియజేశారు. శనివారం జాషువ ప్రాంగణంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సభ్యులు ఆవిష్కరించారు. 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. ఆవిష్కరణ కర్తగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ముఖ్య అతిథిగా ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆత్మీయ అతిథులుగా ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. విగ్రహ ఆవిష్కరణ ముందు 2 గంటలకు నగరంలో బైక్ ర్యాలీ, 4 గంటలకు హెచ్‌సీఎం బాలికల పాఠశాల నుండి డప్పులతో ఊరేగింపు, 5 గంటలక విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంగలకుర్తి ప్రసాద్, పి. షాలేమ్ రాజు, కొమ్మూరి గరటయ్య, ఆర్. మాధవ, చిరంజీవి, ప్రసాద్, త్రిపుర, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ 'డేంజర్ బెల్స్'

**మానవునికి పొంచి ఉన్న క్యాన్సర్ ముప్పు – మారిన జీవనశైలితో క్యాన్సర్ బారిన పడుతున్న జనం**

**అవగాహనతోనే క్యాన్సర్ వ్యాధి నియంత్రణ – ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ వైద్యులు రఘునందన్**

**నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మారిన జీవనశైలిలో వివిధ రకాల ఆహారపు అలవాట్ల వల్ల పురుషులు, మహిళలు అనే లింగభేధం లేకుండా ప్రస్తుతం చాలా మంది అనేక రకాల క్యాన్సర్ల బారిన పడుతున్నారు. క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు, ఎందుకు, ఎలా వస్తుందో చెప్పలేకపోతు న్నారు. క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చు. నోరు, ఛాతీ, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక, రొమ్ము, శ్వాసకోశ, ప్రోస్టేట్, పేగు, జీర్ణశయ, కాలేయ క్యాన్సర్ ల వంటి దాదాపు 100కు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయి. అయితే గడిచిన 30 సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా 50 ఏళ్ల లోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరిగాయంటే ఈ వ్యాధి ప్రభావం ఏమేర వ్యాపిస్తుందో తెలుస్తుంది. సాధారణం గా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే, కొన్ని కారణాల వల్ల, ఆ కణాలు నియంత్రణ కోల్పోయి, చాలా వేగంగా, అనియంత్రితంగా (నియంత్రణ లేకుండా) విభజన చెంది కణ సమూహాలుగా ఏర్పడే స్థితినే క్యాన్సర్ అంటారు. ఈ కణ సమూహాలను 'కణితి' (ట్యూమర్) అని పిలుస్తారు. క్యాన్సర్ కణాలు ముందుగా స్థానిక కణజాలం పైన దాడి చేసి వాటిని నాశనం చేయడమే కాకుండా మన శరీరంలోని రక్తం ,శోషరస వ్యవస్థ (శ్రీఎఎజూప్త్రఫ్‌అఎ ంఎర్‌వఎ) ద్వారా ఇతర బాగాలకు కూడా వ్యాపిస్తాయి. ఇలా వ్యాపించే క్యాన్సరే మెటా స్టాటిక్ క్యాన్సర్ అంటారు. అయితే క్యాన్సర్ బారిన పడిన చాలా మందిలో నిరక్షరాస్యత, క్యాన్సర్ పై సరైన అవగాహన లేకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాలు సైతం కోల్పోతున్నారు.

**క్యాన్సర్ రకాలు....**

క్యాన్సర్ ప్రారంభమయ్యే కణ రకాన్ని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు.

1.కార్సినోమా: క్యాన్సర్లలో కార్సినోమాలు అత్యంత సాధారణ రకం. ఈ క్యాన్సర్ చర్మంలో లేదా శరీరం లోపలి అవయ వాలని కప్పి ఉంచే కణజాలంలో ప్రారంభమవుతుంది. ఇందులో బేసల్ సెల్ కార్సినోమా, స్క్వామస్ సెల్ కార్సినోమా మరియు ట్రాన్సిషనల్ సెల్ కార్సినోమా అనే వివిధ ఉప రకాలు ఉంటాయి.



2.సార్కోమా: కనెక్టివ్ లేదా సపోర్టివ్ టిష్యూల్లో (ఎముక, మృదులాస్థి, కొవ్వు, కండరాలు లేదా రక్త నాళాలలో) ప్రారంభమయ్యే క్యాన్సర్‌ను సార్కోమా అంటారు. సార్కోమా క్యాన్సర్‌లో లియోమియోసా ర్కోమా, కపోసి సార్కోమా, ప్రాణాంతక పైబరస్ హిస్టియోసైటోమా, లిపోసార్కోమా మరియు డెర్మాటోఫైబ్రోసార్కోమా ప్రాటుబెరాన్స్ అనే ఉప రకాలు ఉంటాయి.

3.లుకేమియా: ఇది తెల్ల రక్త కణాలలో ఏర్పడే క్యాన్సర్. ఇది ఎముక మజ్జలో (బోన్ మ్యారో) రక్త కణాలను తయారు చేసే కణజాలంలో వస్తుంది.

4. లింఫోమా మరియు మైలోమా: ఈ క్యాన్సర్లు రోగనిరోధక వ్యవస్థ కణాల్లో ప్రారంభమవుతాయి.

5. మెదడు, వెన్నుపాము క్యాన్సర్లు: ఇవి కేంద్ర నాడీ వ్యవస్థలో ఉత్పన్నమయ్యే క్యాన్సర్లు.

చాలా క్యాన్సర్లలో 4 దశలు ఉంటాయి. అయితే శరీరంలో కణితి స్థానం, పరిమాణం బట్టి దశ-1, దశ-2, దశ-3, దశ-4లుగా వర్గీకరించవచ్చు.

**క్యాన్సర్ లక్షణాలు....**

1. అజీర్ణం లేదా గుండెల్లో మంట
2. రాత్రుళ్లు ఎక్కువ చెమట పట్టడం
3. గొంతు మరియు ముక్కు నుంచి రక్తం కారడం
4. దగ్గు మానకుండా రావడం
5. ఊపిరి ఆడకపోవడం
6. ఆకలి లేకపోవడం మరియు అనుకోకుండా బరువు తగ్గడం
7. ఇబ్బంది పడడం మరియు రక్త వాంతులవ్వడం
8. మూత్రంలో రక్తం, మూత్ర విసర్జన సమయంలో ఇబ్బంది పడడం
9. శరీరంలో కొత్తగా కణితులు మరియు పుట్టుమచ్చలు ఏర్పడడం.
10. నోటి లోపల చిన్నగా తెలుపు లేదా ఎరుపు బొబ్బలు రావడం
11. రొమ్ములు, చనుమొలల్లో మరియు చర్మంలో మార్పులు రావడం

**క్యాన్సర్ చికిత్సలు....**

– డా. ఆర్‌వి. రఘునందన్ ( సీనియర్ కన్సల్టెన్స్ రేడియేషన్ అంకాలజిస్ట్), హెచ్‌సీజీ ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్, ఒంగోలు.

ఈ మధ్య కాలంలో క్యాన్సర్క అధునాతన ట్రీట్మెంట్ విధానాలైన కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి ఉత్తమ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే సర్జరీ సక్సెస్ రేట్ అనేది ఆ క్యాన్సర్ యొక్క రకం, తీవ్రతను బట్టి ఉంటుంది. అంతేకాకుండా జన్యు పరీక్షలు, రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు, బయాప్సీలు వంటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్లను గుర్తించవచ్చు. అయితే క్యాన్సర్‌కు తొలి దశలోనే చికిత్స తీసుకోవడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు సగానికి పైగా మరణాల రేట్లను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లను మరియు జీవనశైలిని మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని హెచ్‌సీజీ ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ సీనియర్ కన్సల్టెన్స్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్‌వి. రఘునందన్ తెలియజేశారు.